మీ ఆత్మీయులలో... స్నేహితులలో... సన్నిహితులలో... ఎవరికైనా... ఎలాంటి శుభ సందర్భమైనా
మీ హృదయపూర్వక శుభాకాంక్షలు...
విజయభాను ద్వారా అందించండి!
విజయభాను
9-3-17, PITHAPURAM COLONY, VISAKHAPATNAM-530 003
❖ Phone : 2564353, Fax : 0891-2569004

విజయభాను

16 Years of Excellence
విజయభాను వార్షికోత్సవ శుభాకాంక్షలు

విశాఖపట్నం, బుధవారం 11-10-2023 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 48 సంచిక : 28 పేజీలు : 08 వెల : 1 రూపాయి

అన్ని వర్గాలకు జరిగిన
మంచిని చెప్పండి

- 26వ తేదీ నుంచి బస్సు యాత్రలు
- రీజినల్ కో-ఆర్డినేటర్లతో భేటీ
- పార్టీ ప్రతినిధుల సమావేశంలో నిర్దేశించిన కార్యక్రమాలపై సమీక్ష

గుంటూరు, (విజయభాను న్యూస్) : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలకు జరిగిన మంచిని.. క్షేత్రస్థాయికి వెళ్లి మరీ తెలియజెప్పాలని పార్టీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. పార్టీ శ్రేణులకు పిలుపు ఇచ్చారు. మంగళవారం వైఎస్సార్‌సీపీ రీజినల్ కో-ఆర్డినేటర్లతో ఆయన భేటీ నిర్వహించారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాల్లో భాగంగా.. ఈ నెల 26వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా బస్సు యాత్రలు నిర్వహించాలని ఆయన ఆదేశించారు. దసరా పండుగ ముగించుకుని ఈ నెల 26వ తేదీ నుంచి బస్సు యాత్రలు మొదలుపెట్టాలి. ప్రతీ నియోజకవర్గంలోనూ సమావేశాలు జరగాలి. మూడు ప్రాంతాల నుంచి ఒక్కో మీటింగ్‌చొప్పున.. ప్రతిరోజూ మూడు మీటింగ్‌లు నిర్వహించాలి. ఇది అత్యంత ముఖ్యమైన కార్యక్రమం. విజయవంతం చేయాలి.. అని పార్టీ శ్రేణుల్ని ఉద్దేశించి సీఎం జగన్ తెలిపారు.

వచ్చే రెండు నెలలపాటు బస్సు యాత్రలు జరగాలి. నియోజకవర్గాల వారీగా సమావేశాల తేదీ, స్థలం.. ఇలా పక్కా ప్రణాళిక తయారు చేసుకోవాలి. బస్సు యాత్ర మీటింగ్‌లో స్థానిక ఎమ్మెల్యే, పార్టీ ఇంఛార్జి సహా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన నాయకులు మాట్లాడాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, నిరుపేద వర్గాలకు చేసిన మేలును వివరించాలి. వచ్చే ఎన్నికలు పేదవాడికి, పెత్తందారులకు మధ్య జరుగుతున్న యుద్ధం. కాబట్టి.. పేదవాడు మన పార్టీని ఓన్ చేసుకోవాలి.

పార్టీ ప్రతినిధుల సమావేశంలో నిర్దేశించిన కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. అంతకు ముందు బస్సు యాత్ర విజయవంతం చేసేందుకు.. ప్రాంతాల వారీగా బాధ్యుల్ని సీఎం జగన్ నియమించారు.

బస్సు యాత్ర మీటింగ్ ఏర్పాట్లను సమన్వయ పర్చడానికి కూడా ముగ్గురు పార్టీ నాయకుల్ని నియమించారు. ఈ భేటీకి విజయసాయిరెడ్డి, పెద్దిరెడ్డి, మిధున్ రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, ఆళ్ల ఆయోధ్య రామిరెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, బొత్స సత్యనారాయణ, చెవిరెడ్డి భాస్కరరెడ్డి, మర్రి రాజశేఖర్, ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, రామసుబ్బారెడ్డి, తలశిల రఘురామ్, లేళ్ల అప్పిరెడ్డి తదితరులు హాజరయ్యారు.

హమాస్‌తో యుద్ధం వేళ.. మోదీకి నెతన్యాహు ఫోన్

దిల్లీ: హమాస్ మిలిటెంట్ల పై ఇజ్రాయెల్ సైన్యం భీకర పోరు కొనసాగిస్తున్న వేళ ఆ దేశ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు భారత ప్రధాని నరేంద్రమోదీ కి ఫోన్ చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఇజ్రాయెల్‌కు అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చిన ప్రధాని మోదీ.. ఉగ్రదాడుల్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. "ఇజ్రాయెల్ -హమాస్ మధ్య ఘర్షణలు, తరువాయి 2లో..

చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై విచారణ శుక్రవారానికి వాయిదా

దిల్లీ: స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తెదేపా అధినేత చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో వాదనలు వాడీ వేడిగా కొనసాగాయి. చంద్రబాబు తరఫున వాదనలు వినిపిస్తున్న సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వే 17ఎ సెక్షన్‌కు సంబంధించిన వివిధ అంశాలు, మరికొన్ని కేసుల్లో వచ్చిన తీర్పులను ప్రస్తావించారు. అనంతరం సీఐడీ తరఫున ముకుల్ రోహత్గీ వాదనలు తరువాయి 2లో..

నిధులు పుష్కలంగా ఉన్నాయి.. ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయండి

ప్రత్యేక సమీక్షలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ సామూహిక గృహ ప్రవేశాల నేపథ్యంలో జిల్లాలోని లేఅవుట్ల సందర్శన

విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులు పుష్కలంగా ఉన్నాయని, బిల్లుల చెల్లింపునకు ఎలాంటి ఇబ్బందీ లేదని కావున జగనన్న కాలనీల్లో చేపట్టిన ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ అధికారులను, వివిధ కాంట్రాక్టు ఎజెన్సీల నిర్వాహకులను ఆదేశించారు. ఈ నెల 12న సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమం నేపథ్యంలో ఆయన మంగళవారం జిల్లాలో పర్యటించారు. ఈ క్రమంలో ముందుగా ఆనందపురం మండల పరిధిలోని గిడిజాల, తంగుడిబిల్లిలో ఏర్పాటు చేసిన జగనన్న లేఅవుట్లను సందర్శించారు. అనంతరం స్థానిక ఉడా చిల్డ్రన్స్ ఎరినాలో ప్రత్యేక కార్యదర్శి దివాన్ మైదీన్, జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున, జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ, గృహ నిర్మాణ శాఖ పీడీ శ్రీనివాసరావులతో కలిసి ఇళ్ల నిర్మాణాల ప్రగతిపై సమీక్ష తరువాయి 2లో..

ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం.. 1,500 హమాస్ మిలిటెంట్ల హతం

గాజా : ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం రోజు రోజుకు తీవ్రతరం అవుతుంది. గాజా స్ట్రిప్‌లో హమాస్‌పై దాడి "ఇప్పుడే ప్రారంభమైంది" అని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తెలిపారు. అధికారికంగా యుద్ధాన్ని ప్రకటించిన ఇజ్రాయెల్ దేశం.. సుమారు 300,000 మంది సైనికులను సిద్ధం చేసింది. దీంతో హమస్ దాడికి ప్రతిస్పందనగా, ఇజ్రాయెల్ భారీ వైమానిక దాడులను ప్రారంభించింది. అర్ధరాత్రి భారీ ఎత్తున యుద్ధ విమానాలతో దాడులు చేసింది. దీంతో హమాస్ తీవ్రవాద సంస్థకు చెందిన దాదాపు 1500 మంది తీవ్రవాద మిలిటెంట్ల మృతదేహాలు లభ్యమైనట్లు ఇజ్రాయెల్ మిలిటరీ ప్రకటించింది.

అలాగే నిన్న రాత్రి హమాస్ తీవ్రవాదులు.. ఇజ్రాయెల్‌పై భారీ ఎత్తున రాకెట్ల దాడి చేశారు. అయితే ఇజ్రాయెల్‌కు ఉన్న అత్యాధునిక డ్రోన్, సెన్సార్ టెక్నాలజీ వల్ల వాటిని ఆకాశంలోనే పేల్చేశారు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

సంబంధంలేని ప్రశ్నలు అడిగారు..

బుధవారం పనుందంటే, విచారణకు పిలిచారు: తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్

విజయవాడ: అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సీఐడీ విచారణ ముగిసింది. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సీఐడీ అధికారులు లోకేశ్‌ని ప్రశ్నించారు. విచారణ అనంతరం బయటకు వచ్చిన లోకేశ్ మీడియాతో మాట్లాడారు. "గత నెల 30న 41ఏ కింద నాకు సీఐడీ అధికారులు నోటీసులు తరువాయి 2లో..

ఇజ్రాయెల్ - హమాస్ పోరు.. ప్రయాణికులకు ఎయిరిండియా ఊరట

దిల్లీ: హమాస్ మిలిటెంట్ల దాడితో ఇజ్రాయెల్ లో యుద్ధ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో భారత విమానయాన సంస్థ ఎయిరిండియా కీలక నిర్ణయం తీసుకుంది. టెల్ అవీవ్‌కు రాకపోకల కోసం బుక్ చేసుకున్న టికెట్లను రద్దు చేసుకుంటే వాటిపై ఛార్జీలను ఎత్తివేస్తూ ప్రయాణికులకు కాస్త ఊరట కల్పించింది. "టెల్ అవీవ్ నుంచి వచ్చేందుకు లేదా అక్కడకు వెళ్లేందుకు బుక్ చేసిన టికెట్లను క్యాన్సిల్ /రీషెడ్యుల్ చేసుకుంటే వాటిపై ఛార్జీలను ఒకసారికి రద్దుచేస్తున్నాం. అక్టోబరు 31 వరకు ప్రయాణాల కోసం అక్టోబరు 9వ తేదీకి ముందు బుక్ చేసుకున్న టికెట్లపై ఈ ఆఫర్ వర్తిస్తుంది" అని ఎయిరిండియా ఎక్స్ వేదికగా వెల్లడించింది. ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఇప్పటికే భారత్ నుంచి ఇజ్రాయెల్‌కు రాకపోకలు సాగించే విమానాలను ఎయిరిండియా రద్దు చేసిన విషయం తెలిసిందే. 'ప్రయాణికులు, సిబ్బంది భద్రత దృష్ట్యా.. తరువాయి 2లో..

మైనర్ బాలికపై లైంగిక దాడి కేసులో నిందితుడికి
20సం జైలు శిక్ష, 15 వేల జరిమాన

దిశ చట్టం స్పీడ్ ట్రయల్ కి ఉపయోగపడింది స్పెషల్ పోక్సో స్పెషల్ పీ.పీ కరణం కృష్ణ

విశాఖపట్నం క్రైమ్(విజయభాను న్యూస్) : తొమ్మిది యేళ్ళ బాలిక పై లైంగిక దాడికి పాల్పడిన ఘటనలో విశాఖ స్పెషల్ పోక్సో కోర్టు సంచలన తీర్పు. నిందితుడికి 20 సంవత్సరల జైల్ శిక్ష, రూ. 15,000 జరిమానా విధించి, బాధితురాలికి 04 లక్షల నష్ట పరిహారం చెల్లించాలని న్యాయస్థానం తీర్పు.ఈ కేసులో బాధితులకు నాయ్యం జరిగే లాగా దిశ చట్టం స్పీడ్ ట్రయల్ కి ఉపయోగ పడింది అని అన్న స్పెషల్ పోక్సో పీ.పీ కరణం కృష్ణ అభిప్రాయపడ్డారు. మంగళవారం విశాఖపట్నం గౌరవ స్పెషల్ పోక్సో కోర్టు జడ్జి ఆనంది గాజువాక పోలీసు స్టేషన్, క్రైమ్ నెంబర్ 324/2016 వైడ్ ఎస్ సీ నెంబర్ 138/19 యూ/S 354-ఏ ఐపీసీ, సెక్షన్ 4,8 అఫ్ పోక్సో యాక్ట్ నందు విచారణ ముగిసిన తర్వాత ముద్దాయి షేక్ కాసిం కు 20 సంవత్సరల జైల్ శిక్ష, 15,000/- జరిమానా మరియు బాధితురాలికి 04 లక్షల నష్ట పరిహారం చెల్లించాలని తీర్పు ఇవ్వడం జరిగింది.

04-07-2016వ సంవత్సరంలో గాజువాకలో ఉంటున్న బాలిక తండ్రి పిర్యాదు ప్రకారం తమ రోజూ వారి పనుల నిమిత్తం అతను తన భార్యతో కలిసి వెళ్తూ, తన కూతురిని, కొడుకుని ఇంట్లోనే వదిలి వెళ్ళారు. సాయింత్రం తిరిగి వచ్చి చూడగా ఇంట్లో ఇద్దరు లేకపోవడం గుర్తించి చుట్టుప్రక్కల గాలించగా, తన ఇంటి వెనుక ఉండే షేక్ కాసిం ఇంట్లో నుంచి వస్తూ ఉండటం గమనించి, ఏమి జరిగింది అని అడుగగా నిందితుడు పాప ప్రైవేట్ భాగాలను తాకి, బాలికపై లైంగిక దాడికి పాల్పడినట్లు తెలుసుకొని గాజువాక పోలీసు స్టేషన్ కి పిర్యాదు చేశారు. ముద్దాయి షేక్ కాసిం కు గాజువాక పోలీసు స్టేషన్ నందు రౌడీ షీట్ కూడా కలిగి ఉన్నది. విచారణ అనంతరం నేరం రుజువు కావడంతో గౌరవ కోర్టు వారు పై సంచలన తీర్పు విధించడం జరిగినది.

పై కేసు నందు కన్విక్షన్ పడుటలో ప్రతిభ కనబరిచిన స్పెషల్ పోక్సో పీ.పీ కరణం కృష్ణ ని, కేసు ట్రయిల్ జరడంలో పురోగతి చూపించిన నగర పోలీసు అధికారులను, ఈ కేసులో ప్రతిభ కనబరిచిన ఐ.ఓ ను నగర పోలీసు కమిషనర్ డా.ఏ. రవి శంకర్ (ఐ.పి.ఎస్) అభినందించడం జరిగింది, కోర్టు ట్రైల్స్ నందు విశేష సేవలు అందించినందుకు గాను అభినంధించి, ఏపీ డి.జి.పి అదేశాలను అనుసరించి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొన్న ప్రయారిటీ కేసుల నందు కోర్టులో ట్రయిల్ కు వచ్చి కన్విక్షన్ పడేంత వరకూ ఉన్నతాధికారులు ప్రతీ కేసును కన్విక్షన్ పడే వరకూ పూర్తి మోనటరింగ్ చేయాలని, ప్రతీ ఉన్నతాధికారి 5 కేసులు మోనటరింగ్ చేసే విధముగా అదేశాలు ఇచ్చామనీ, కేసుల విషయం లో క్రమం తప్పకుండా స్టేషన్ ఇన్స్పెక్టర్ల తో మాట్లాడుతూ ఉండాలని, ఎక్కువ కేసులు గల రౌడీ షీటర్స్, సస్పెక్ట్ షీటర్స్ పై నిరంతరం దృష్టి పెట్టాలని తెలిపారు, ప్రతీ నెలా కన్విక్షన్ పడుతున్న కేసుల సంఖ్య మునుపటి నెలతో పోల్చినప్పుడు పెరుగుదల కనిపించాలని తెలిపారు.

Star Facilities with Economic Price @999/-



Centrally located with good hospitality

- 32 " LED TV with USB drive
- E-Safe Locker • Lift facility
- Coffee / Tea Maker • WIFI Internet
- 24 Hrs running hot/cold water
- Standby Generator
- Complimentary Mineral Water Bottle

Hotel VB Grand

9-3-17, Beside NH-5, Opp. Automotive Manufacturers, Pithapuram Colony, Visakhapatnam-3
Cell : 07680-995759, 0891-2750555

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే యు.వి రమణమూర్తి రాజు (కన్నబాబు) అన్నారు . మంగళవారం అచ్యుతాపురం మండలంలో చొడపల్లి సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమనీ ఎమ్మెల్యే యు.వి రమణమూర్తి రాజు (కన్నబాబు) , మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్ వర్మ (తేజ) ప్రారంభించారు . ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు . ప్రతి ఇంటికీ వెళ్లి ప్రాథమిక వైద్య పరీక్షల ద్వారా అనారోగ్య సమస్యల్ని గుర్తించి వారికి ఉచితంగా వైద్యం , మందులు అందించడంతో పాటు రోగులకు సలహాలు సూచనలు ఇస్తారు కావున ప్రజలు అందరూ ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వినియోగించుకోవాలన్నారు . ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోనా సంధ్య బుజ్జి , జడ్పీటిసీ లాలం రాంబాబు , కో జడ్పీటిసీ నర్మాల కుమార్ , వైసిపి మండల పార్టీ అధ్యక్షులు దేశంశెట్టి శంకరరావు ప్రజా ప్రతినిధిలు , నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

యోగా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే అదీప్ రాజ్

పరవాడ :-పరవాడ మండలం రావాడ గ్రామ పంచాయతీలో గల ధర్మారాయుడుపేట జడ్పీ హైస్కూల్లోనిర్వహిస్తున్న ఉమ్మడి విశాఖపట్నంజిల్లాల యోగా పోటీ లను శాసన సభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ మరియు పరవాడ మండల ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు, జడ్పిటిసి పి.ఎస్ రాజు ముఖ్య అతిథిగా హాజరై వీళ్ళు చేతుల మీదుగా ప్రారంభించారు... ప్రతి ఒక్క మనిషి ఉత్సాహంగా ఉల్లాసంగా ఉండటం కొరకు యోగాలు ఎంతగానో తోడ్పడుతాయని పేర్కొన్నారు..

ఈ కార్యక్రమంలో పరవాడ మండల వైస్ ఎంపీపీ బంధం నాగేశ్వర రావు , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోన రామారావు, స్థానిక సర్పంచ్ మోటూరు సన్యాసి నాయుడు , మండల జెసిఎస్ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు, పంచాయతీ కార్యదర్శి అనురాధ, అనకాపల్లి జిల్లా సచివాలయ యూనియన్ ప్రెసిడెంట్ వెంకట రమణ, ఎక్స్ సోషల్ మీడియా ఇంచార్జ్ పల్లా గోవింద్, వ్యాయామ ఉపాధ్యాయుల సిహెచ్ రమణారావు స్కూల్ కమిటీ చైర్మన్ గొలగాని బాబురావు, తోట పవన్ కుమార్, కొలగాని సాంబ , కోర్ని రవి యాదవ్ , కాకి శ్రీను , కడవల రాజు , మేడిశెట్టి అప్పలరాజు , షేక్ భాషా మరియ స్థానిక నాయకులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

ఇజ్రాయెల్ – హమాస్ పోరు.. ప్రయాణికులకు ఎయిరిండియా ఊరట

టెల్ అవీవ్‌కు రాకపోకలు సాగించే ఎయిర్ ఇండియా విమానాలను అక్టోబరు 14 వరకు నిలిపివేస్తున్నాం' అని సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ తేదీల్లో టికెట్ కన్ఫామ్ అయిన ప్రయాణికులకు అన్ని విధాలా తోడ్పాటునందిస్తామని పేర్కొంది. ఎయిరిండియాతో పాటు దాదాపు అన్ని ప్రధాన విమానయాన సంస్థలు ఇజ్రాయెల్‌కు విమానాలను నిలిపేశాయి. ఇందులో అమెరికా సంస్థలు అధికంగా ఉన్నాయి. ఇక, హమాస్ మిలిటెంట్లు, ఇజ్రాయెల్ సైన్యానికి మధ్య నాలుగో రోజు పోరు కొనసాగుతోంది. తమ దేశంలోకి చొరబడిన 1500 మంది ఉగ్రవాదులను మట్టుబెట్టినట్లు ఇజ్రాయెల్ ప్రకటించిన విషయం తెలిసిందే.

హనుమంతుని ఆధ్వర్యంలో వైస్సార్ కలినిలో చేతిపంపు బోరు ఏర్పాటు

మధురవాడ (విజయభాను న్యూస్) : తనదైన శైలిలో ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ అందరికి అప్తుడుగా నిలుస్తన్న పోతిన హనుమంతురావు మరో అడుగు ముందుకేసి వార్డులో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. మహా విశాఖ 5 వ వార్డు పరిధి వైస్సార్ కోలోనిలి నీటి ఎద్దడి ఎక్కువుగా ఉండడంతో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భీమిలి ఎమ్మెల్యే అవంతి దృష్టికి వార్డ్ అధ్యక్షుడు పోతిన హనుమంతురావు తీసుకురావడంతో సకాలంలో స్పందించి మంగళవారం వైస్సార్ కాలనీ టైపు 2 బ్లాక్ నెంబర్ 24 దగ్గర కాలనీవాసులు నీటి అవసరం నిమిత్తం చేతిపంపు బోరు ఏర్పాటు చేసారు. కార్యక్రమంలో జే సి ఎస్ మండల కన్వీనర్ పోతిన సురేష్, మహిళా అధ్యక్షురాలు శివ లక్ష్మీ, వంకర అప్పారావు, దేవా, అప్పలరాజు, హేమంత్, రుషికేశ్వరరావు, ప్రసాదు, మోహన్ రావు, డాక్టరు నాయుడు, అప్పారావు, నాగేశ్వరరావు, పీటరు, ఈశ్వరరావు, చిన్న నూకరాజు, బంగార్రాజు, నాగేశ్వరరావు, రాజు, అప్పారావు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

సంబంధంలేని ప్రశ్నలు అడిగారు..

ఇచ్చి విచారణకు రావాలన్నారు. ఆ మేరకు ఇవాళ విచారణకు హాజరయ్యా. అయితే, ఇన్నర్ రింగ్ రోడ్డుతో సంబంధం లేని అనేక ప్రశ్నలు అడిగారు. ఇన్నర్ రింగ్ రోడ్డుకు సంబంధించి ఎలాంటి ఆధారాలు నా ముందు పెట్టలేదు. సీఐడీ అధికారులు నన్ను 50 ప్రశ్నలు అడిగారు. నేను, నా కుటుంబసభ్యులు లేని ఇన్నర్ రింగ్ రోడ్డు విషయంలో ఎలా లాభపడ్డారో ఒక్క ప్రశ్న కూడా వేయలేదు. నేను ఇప్పటికే స్పష్టంగా చెప్పా. ఇది కక్షసాధింపు తప్ప ఎలాంటి ఆధారాలు లేని కేసు. ఈ ప్రభుత్వం దొంగ ఎఫ్ఐఆర్‌లు నమోదు చేస్తోంది. బుధవారం వివిధ పనులతో బిజీగా ఉంటాను.. ఏవైనా ప్రశ్నలు ఉంటే ఎంత సమయమైనా సరే ఇవాళే అడగాలని.. వాటికి సమాధానం చెబుతానని విచారణాధికారిని కోరా. అయినప్పటికీ బుధవారం మరోసారి విచారణకు రావాలని చెబుతూ అక్కడే నాకు 41 ఏ నోటీసులు ఇచ్చారు. ఈరోజు వచ్చిన విధంగానే బుధవారం కూడా విచారణకు హాజరవుతా" అని లోకేశ్ తెలిపారు.

ఇన్నర్ రింగ్ రోడ్ అలైన్‌మెంట్‌కు సంబంధించిన అంశం ఏనాడైనా గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ (లోకేశ్ మంత్రిగా ఉన్న సమయంలో) వద్ద ప్రస్తావనకు వచ్చిందా అని ఒక్క ప్రశ్న అడిగారు. అది మినహా మిగతా 49 ప్రశ్నలు ఇన్నర్ రింగ్ రోడ్డుతో సంబంధం లేకుండా అడిగారు. హెరిటేజ్ ఫుడ్స్, గతంలో పార్టీలో నేను చేసిన పదవులు, హెరిటేజ్‌లో ఎలాంటి పదవుల్లో ఉన్నాను, ప్రభుత్వంలో ఏ పదవుల్లో ఉన్నా.. ఇలాంటి సాధారణ ప్రశ్నలు వేశారు. గూగుల్‌లో కొడితే సమాధానాలు లభించే ప్రశ్నలనే మరోసారి నన్ను అడిగారు. అయినా సరే అధికారులు అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పా. ఏం తప్పు చేయనప్పుడు భయపడాల్సిన అవసరం లేదు.

యువతకు ఉద్యోగాలు కల్పించాలి, ఏపీకి రాజధాని ఏది? పోలవరం ఎప్పుడు పూర్తవుతుందని అడిగారు కాబట్టే తెదేపా అధినేత చంద్రబాబును జ్యుడిషియల్ రిమాండ్‌కు పంపించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా సామాన్య ప్రజలు ఒక పోస్టు పెడితే వాళ్లపై ఎందుకు దొంగ కేసులు పెడుతున్నారని ప్రశ్నించినందుకే చంద్రబాబును జైల్లో పెట్టించారు. ఎలాంటి ఆధారాలు లేకపోయినా దొంగ కేసులు పెట్టి ఇలా విచారణకు పిలుస్తారు. సమయాన్ని వృథా చేస్తారు. చంద్రబాబు అరెస్టుతో ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదంటే ఎవరు నమ్ముతారు? ఘటనలో రాష్ట్ర ప్రభుత్వానికి పాత్ర లేదనడం సరికాదు. ఏసీబీ, సీఐడీ అనేవి ప్రభుత్వ సంస్థలే కదా.. ఎలాంటి దర్యాప్తు చేసినా రాష్ట్ర ప్రభుత్వానికే కదా అవి రిపోర్టు చేసేది. ఈ విషయంలో సీఎం జగన్‌కు అవగాహన లేదనుకుంటాను. ఆయన డీజీ దగ్గర పాఠాలు చెప్పిచ్చుకుంటే బాగుంటుంది" అని లోకేశ్ వ్యాఖ్యానించారు.

నిధులు పుష్కలంగా ఉన్నాయి.. ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయండి

నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాల వేగవంతానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు మార్గనిర్దేశకాలు జారీ చేశారు. అన్ని విభాగాల అధికారులూ సమన్వయంతో కృషి చేసి నిర్ణీత గడువులోగా శతశాతం నిర్మాణాలను పూర్తి చేయాలని సూచించారు. ఈ క్రమంలో ఇప్పటి వరకు జిల్లాలో జరిగిన పని వివరాలు, సాధించిన ప్రగతిపై ఆరా తీశారు. డిసెంబర్ మాసం పూర్తి నాటికి ఇళ్ల నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లో చేసి తీరాల్సిందే అని నిర్దేశించారు. సంబంధిత లేఅవుట్లలో ఇళ్లను జియో ట్యాగింగ్ ద్వారా అనుసంధానించాలని, లబ్ధిదారులందరికీ బ్యాంకు ఖాతాలు తెరవాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రక్రియను వారంలోగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. లబ్ధిదారులను అన్ని విధాలుగా ప్రోత్సహించి నిర్మాణాలను పూర్తి చేయించేందుకు కృషి చేయాలని అధికారులకు చెప్పారు. ఒక వేళ ఎవరైనా లబ్ధిదారులు ఆసక్తి కనబరచకపోతే ఇంటి పట్టాను రద్దు చేసేయాలని స్పష్టం చేశారు. నిర్మాణాలకు సంబంధించి అన్ని రకాల సాంకేతిక ప్రక్రియలను పూర్తి చేసి ఎప్పటికప్పుడు స్టేజ్ అప్‌డేషన్ చేయాలని సూచించారు. అలాగే ఇళ్ల నిర్మాణాల ప్రక్రియలో భాగస్వామ్యం అవుతున్న ఇంజనీరింగ్ అసిస్టెంట్, వార్డు ఎమినిటీస్ సెక్రటరీకి బీఎల్వో బాధ్యతలు అప్పగించవద్దని చెప్పారు. ఆయా కాలనీల పరిధిలో బ్రిక్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు అనుమతులు ఇస్తూ తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాలకు కావాల్సిన మెటిరీయల్ ను క్రమం తప్పకుండా సరఫరా చేయాలని, బిల్లుల చెల్లింపులో జాప్యం చేయొద్దని సూచించారు. ఎన్నికల ప్రక్రియ మొదలైనా ఇళ్ల నిర్మాణాలు ఆగడానికి వీలులేదని అది నిరంతరంగా కొనసాగాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ పేర్కొన్నారు. కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకొని నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ఎజెన్సీ నిర్వాహకులు మరింత శ్రద్ధ వహించాలి థర్డ్ ఆప్షన్లో భాగంగా చేపట్టిన ఇళ్ల నిర్మాణాల్లో మరింత ప్రగతి సాధించాలని కాంట్రాక్టు ఏజెన్సీ నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ వహించి నిర్ణీత గడువులోగా నిర్మాణాలను పూర్తి చేసి ఇళ్లను సంబంధిత లబ్ధిదారులకు అప్పగించాలని చెప్పారు. ఒక వేళ ఏదైనా ఏజెన్సీ పనితీరు సరిగ్గా లేకపోతే ఒప్పందాన్ని రద్దు చేసుకొని మరొక ఏజెన్సీకి అవకాశం ఇవ్వాలని కలెక్టర్ కు సూచించారు. ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం వద్ద రూ.1500 కోట్లు ఉన్నాయని, కావున ఆశించిన మేర ఫలితాలు సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చెప్పారు. బిల్లుల చెల్లింపులో ఎలాంటి ఇబ్బందీ రాదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున మాట్లాడుతూ ఈ నెలాఖరి నాటికి గుర్తించిన సమస్యలను పరిష్కరించి మెరుగైన ఫలితాలు సాధిస్తామని పేర్కొన్నారు. ఇసుక తరలింపులో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఏజెన్సీ నిర్వాహకులు కలెక్టర్ దృష్టికి తీసుకరాగా ప్రత్యేక కూపన్లు అందజేస్తామని బదులిచ్చారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి దివాన్ మైదీన్, జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున, జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ, గృహ నిర్మాణ శాఖ పీడీ శ్రీనివాసరావు, జీవీఎంసీ ఈఈ రవికృష్ణ రాజు, గృహ నిర్మాణ శాఖ ఈఈ, డీఈలు, ఏఈలు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై విచారణ శుక్రవారానికి వాయిదా

వినిపించారు. తదుపరి విచారణను ధర్మాసనం శుక్రవారానికి వాయిదా వేసింది.

17ఎ సెక్షన్ పరిధిలోని అంశాలను చంద్రబాబు తరఫు న్యాయవాది హరీశ్ సాల్వే కోర్టు ముందుంచారు. రఫేల్ కొనుగోళ్లపై యశ్వంత్ సిన్హా వేసిన పిటిషన్, అనంతరం దాఖలైన పలు కేసులపై వచ్చిన తీర్పులను ఆయన ఉదహరించారు. రఫేల్ కేసులో జస్టిస్ కేఎం జోసెఫ్ ఇచ్చిన తీర్పును ప్రస్తావించారు. రఫేల్ కొనుగోళ్లపై 2019లో యశ్వంత్ సిన్హా దాఖలు చేసిన రివ్యూ పిటిషన్లను జస్టిస్ కేఎం జోసెఫ్ కొట్టివేసిన విషయాన్ని సాల్వే గుర్తుచేశారు. చట్టం, సవరణలను అన్వయించడానికి అనేక ఉదాహరణలను బెంచ్ ముందు ఆయన ఉంచారు. "రఫేల్ కేసు ఆరోపణలు 2016కు సంబంధించినవి. 2019లో యశ్వంత్ సిన్హా పిటిషన్లపై తీర్పులు వచ్చాయి. చట్ట సవరణకు ముందున్న ఆరోపణలను పరిగణనలోకి తీసుకునే 2019లో కేసు కొట్టేశారు. '1988 అవినీతి నిరోధక చట్టం' ప్రకారం పోలీసులకు ఇన్వెస్టిగేషన్ జరిపే హక్కు ఉండదు. ఇన్వెస్టిగేషన్ అనేది పోలీసుల బాధ్యత మాత్రమే. అన్నిరకాల విధుల్లోని ప్రభుత్వ అధికారులకు సెక్షన్ 17ఎతో రక్షణ లభించింది"అని పేర్కొన్నారు. వివిధ రాష్ట్రాల హైకోర్టుల తీర్పులను ఈ సందర్భంగా సాల్వే ప్రస్తావించారు. పూర్వ అంశాలకు కూడా వర్తించేలా ఆర్టికల్ 20(1)పై వచ్చిన తీర్పును ఆయన ఉదహరించారు. స్పందించిన జస్టిస్ అనిరుద్ధ బోస్.. సుప్రీంకోర్టులో తీర్పులు ఉన్నప్పుడు మిగిలిన హైకోర్టుల తీర్పుల ప్రస్తావన అవసరం లేదన్నారు. ఈ పరిణామాలన్నింటి ప్రకారం కేసు నమోదుకు గవర్నర్ ముందస్తు అనుమతి తప్పనిసరి అని సాల్వే వాదించారు. ఈ పరిణామాలను చూస్తే చంద్రబాబుపై ఆరోపణల విచారణకు కచ్చితంగా ముందే గవర్నర్ అనుమతి తప్పనిసరి అని చెప్పారు. 2011లో జరిగిన దేవిందర్ పాల్‌సింగ్ బుల్లర్ కేసును ఈ సందర్భంగా హరీశ్ సాల్వే ప్రస్తావించారు. "కేసు ప్రారంభం చట్ట నిబంధనలకు అనుగుణంగా లేకపోతే తర్వాత పరిణామాలేవీ చట్టబద్ధం కావని బుల్లర్ కేసులో తీర్పు ఉంది. ప్రారంభమే చట్టబద్ధం కానప్పుడు కేసు మూలాన్నే తిరస్కరించాల్సి ఉంటుంది. ఈ కేసు మూలంలోనే దోషం ఉన్నందున బుల్లర్ కేసును పరిగణనలోకి తీసుకోవాలని బలంగా కోరుతున్నా. స్కిల్ కేసులో చంద్రబాబుపై నమోదైన ఎఫ్ఐఆర్ చట్టబద్ధం కాదు. దాన్నే సవాల్ చేస్తున్నా. అన్నీ కలిపేసి ఒక ఎఫ్ఐఆర్‌ను రూపొందించారు. అందులో ఎక్కడా చంద్రబాబు పేరు లేదు" అని హరీశ్ సాల్వే వాదించారు.

2018కి ముందు విచారణ కొంతవరకు జరిగి నిలిచిపోయిందని.. అంతమాత్రాన విచారణ జరగనట్లు కాదని సీఐడీ తరఫున ముకుల్ రోహత్గీ వాదించారు. "2018 మేలో మెమో దాఖలు చేశారు. అందులో తగిన వివరాలు ఉన్నాయి. మెమోకు సంబంధించిన డాక్యుమెంట్లన్నీ బెంచ్ ముందు ఉంచుతున్నాం. విచారణ ముగిశాక పత్రాలు ఇచ్చామన్న దానిని పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం లేదు. వాదనలు జరుగుతున్నప్పుడు 400 పేజీల బండిల్‌ను హైకోర్టు బెంచ్ ముందుంచారు. మేం కూడా అదేరోజు అవసరమైన డాక్యుమెంట్లను కోర్టు ముందుంచాం. 2018 చట్టసవరణ తర్వాత చంద్రబాబును ఎఫ్ఐఆర్‌లో చేర్చినప్పటికీ దీన్ని రాజకీయ ప్రతీకార చర్యగా చూడకూడదు. ఆయనపై తగినన్ని ఆధారాలు దొరికిన తర్వాత 2021లో కేసు నమోదు చేశారు. కేసులో చంద్రబాబును ఎప్పుడు చేర్చినప్పటికీ విచారణ కొనసాగుతున్నట్లుగానే పరిగణించాలి. చట్టసవరణకు ముందున్న ఆరోపణలకు అంతకుముందున్న చట్టమే వర్తిస్తుంది. చట్టసవరణకు ముందున్న నేరం కాబట్టి 17ఎ వర్తించదు" అని రోహత్గీ తన వాదనలు వినిపించారు.

ఈ సమయంలో జస్టిస్ బేలా ఎం.త్రివేది స్పందిస్తూ అవినీతి నిరోధక చట్టం అమలు కానప్పుడు మిగిలినవేవీ పరిగణనలోకి తీసుకోవద్దని పిటిషనర్ తరఫు న్యాయవాదులు కోరారని.. ఆ చట్టమే వర్తించనప్పుడు అసలు కేసు మూలాల నుంచి కొట్టేయాలని పిటిషనర్ తరఫు న్యాయవాదులు చెబుతున్నారన్నారు. అనంతరం మళ్లీ రోహత్గీ వాదనలు వినిపిస్తూ "అవినీతి నిరోధక చట్టం వర్తించనపుడు ఐపీసీ సెక్షన్ 420 కింద కేసును పరిగణనలోకి తీసుకోవాలి. సెక్షన్ 420 పరిగణనలోకి తీసుకోవాలంటే అవినీతి నిరోధక చట్టం వర్తించదని కాదు. అనేక రకాల నేరాలు కలగలసి ఉన్నప్పుడు స్పెషల్ జడ్జికి విచారణాధికారం ఉంటుంది. అవినీతి నిరోధక చట్టం వర్తించదు అనుకున్నప్పుడు ఇతర చట్టాలకు అనుగుణంగా విచారణ జరపాలి. నేరం ఎప్పుడు జరిగిందో.. అప్పటి చట్టం ప్రకారమే విచారణ జరపాలి. పరిణామ క్రమంలో చట్టంలో వచ్చిన మార్పులను పాత నేరాలకు వర్తింపజేయకూడదు. చట్టసవరణలతో ఎలాంటి పరిణామాలు వచ్చాయన్నది కాదు.. ఎప్పటి నేరానికి అప్పటి చట్టమే వర్తించాలి. 17ఎ ప్రకారం ప్రిలిమినరీ ఎంక్వయిరీ చేయొచ్చు"అని చెప్పారు. 17ఎ ప్రకారం ఎంక్వయిరీ, ఇంక్వయిరీ, ఇన్వెస్టిగేషన్ దేనికీ అవకాశం లేదని బెంచ్ పేర్కొనగా.. పబ్లిక్ ఇంట్రెస్ట్‌తో నిర్ణయాలు తీసుకుని వ్యక్తి ప్రయోజనాలకు అవకాశం కల్పిస్తే దానికి 17ఎ ఎలా వర్తిస్తుంది? అని రోహత్గీ వాదించారు. "17ఎను అవినీతిని నిరోధించేందుకు తీసుకొచ్చారు. భారీ ఎత్తున అవినీతి జరిగినప్పుడు.. అందులో ప్రాథమిక సాక్ష్యాలు ఉన్నప్పుడు కేవలం అధికార విధుల నిర్వహణగా పరిగణించలేం. 17ఎ సవరణ నేరస్థులకు రక్షణ కవచంగా మారకూడదు. నిజాయతీపరులైన అధికారులు, ప్రజాప్రతినిధులను అనవసర భయాల నుంచి దూరం చేయడం కోసమే ఈ సవరణ చేశారు. నేరం జరిగిన సమయంలో ఉన్న చట్టమే అమల్లోకి వస్తుంది" అంటూ గతంలో ఇచ్చిన తీర్పును ముకుల్ రోహత్గీ ఉదహరించారు. అనంతరం విచారణను శుక్రవారానికి వాయిదా వేస్తున్నట్లు సుప్రీంకోర్టు ధర్మాసనం తెలిపింది.

హమాస్‌తో యుద్ధం వేళ.. మోదీకి నెతన్యాహు ఫోన్

అక్కడి తాజా పరిస్థితుల గురించి నెతన్యాహు ఫోన్ చేసి తెలియజేశారు. ఈ విపత్కర పరిస్థితుల్లో ఇజ్రాయెల్‌కు యావత్ భారతావని అండగా నిలుస్తుంది. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా సరే.. దాన్ని భారత్ నిస్సందేహంగా, తీవ్రంగా ఖండిస్తుంది" అని మోదీ ఎక్స్ (ట్విటర్) వేదికగా వెల్లడించారు. తమ దేశంలోకి చొరబడి మారణహోమం సృష్టించిన హమాస్ మిలిటెంట్లను తుడిచిపెట్టేందుకు ఇజ్రాయెల్ సైన్యం భీకర పోరు కొనసాగిస్తోంది. గాజా స్ట్రిప్‌లోని హమాస్ స్థావరాలపై వైమానిక దాడులు చేస్తోంది. మరోవైపు తమ భూభాగంలోకి చొరబడిన దాదాపు 1500 మంది హమాస్ ఉగ్రవాదులను హతమార్చినట్లు ఇజ్రాయెల్ సైన్యం వెల్లడించింది.

హమాస్‌తో యుద్ధం నేపథ్యంలో దేశ ప్రజలనుద్దేశించి నెతన్యాహు మాట్లాడారు. తమ దేశంపై దాడి చేసి హమాస్ ఘోర తప్పిదం చేసిందని, అందుకు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ యుద్ధాన్ని తాము మొదలుపెట్టలేదని, కానీ ముగించేది మాత్రం తామేనని అన్నారు. తమ ప్రతిదాడి హమాస్‌తో పాటు, ఇజ్రాయెల్ శత్రు దేశాలకు దశాబ్దాలపాటు గుర్తుండిపోతుందని నెతన్యాహు హెచ్చరించారు.

పేద బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** విశాఖ దక్షిణ నియోజకవర్గం 35 వ వార్డు పరిధిలో ఉన్న జనతా బజార్ షాపింగ్ కాంప్లెక్స్ నందు వెల్లుల్లి భాస్కరరావు 35 వార్డ్ వైఎస్ఆర్సిపి కార్పొరేటర్ జన్మదిన వేడుకలు ముగించుకొని నెలరోజులు అయిన సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం పేదలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం షాపింగ్ కాంప్లెక్స్ వారు ఏర్పాటు చేయడం జరిగినది అలాగే వారి సమస్యలను వినతి పత్రం ద్వారా తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మన పేదల పక్షపాతి వైసిపి కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు విచ్చేసి ఆయన చేతుల మీదుగా పేదలకు దుప్పట్లు పంపిణీ చేసి అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి ఆయన చేతుల మీదుగా వడ్డించిన చేయడం జరిగినది కార్యక్రమంలో విల్లూరి మాట్లాడుతూ మీరు. తెలిపిన సమస్యలను తప్పకుండా నేను నేను నెరవేర్చుతాను అని హామీ ఇస్తూ వైసీపీ ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాలని ఆక్కున చేర్చుకోవడంలో తండ్రికి తగ్గ తనయుడిగా రాజన్న ముద్దుబిడ్డ ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎస్ టి నా బి సి నా మైనార్టీ అని పేద బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తూ రాష్ట్రం అభివృద్ధి చెందాలి అంటే అభివృద్ధి ఎంత ముఖ్యమో అదే విధంగా సంక్షేమ పథకాలు కూడా అంతే ముఖ్యమని వెలుగెత్తి చాటి చెప్పి ఆంధ్ర రాష్ట్ర పరిపాలన విధానాన్ని ఇతర రాష్ట్రాలకి తలమానికంగా దిక్సూచిగా పరిపాలన కొనసాగించిన ఏకైక ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి పేదల ప్రభుత్వం అని రాబోయే రోజుల్లో మళ్ళీ పేదల ప్రభుత్వ వచ్చేలా పేదలందరూ కష్టపడాలని బడుగు బలహీన వర్గాలు అందరూ కూడా ఈ ప్రభుత్వాన్ని మళ్ళీ పరిపాలన వచ్చేలా చూసుకోవాలని ఆయన మాట్లాడడం జరిగినది ఈ కార్యక్రమంలో జనతా బజార్ షాపింగ్ కాంప్లెక్స్ ప్రెసిడెంట్ మైనార్టీ నాయకులు సయ్యద్ జహీంగీర్ వైస్ ప్రెసిడెంట్ బాబు కోశాధికారి దినకర్ 35 వ వార్డులో స్వయంభుగా వెలసిన శ్రీ శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి దేవస్థానం చైర్మన్ మల్లి బాబు ధర్మకర్తలు భక్తి మంగరాజు యాల్ల రమణమ్మ వర్కింగ్ ప్రెసిడెంట్ మహంతి గౌరీ శంకర్ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు సచివాలయం కన్వీనర్లు గృహసారథులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయండి.

అక్రమంగా అరెస్టయినా చంద్రబాబు త్వరగా విడుదల కావాలి

- చంద్రబాబు అరెస్టు విషయం సీఎం జగన్ కు తెలియదనడం హాస్యస్పదం
- చంద్రబాబు ఆయురారోగ్యాలతో ఉండి, కడిగిన ముత్యంలా బయటకు రావాలి
- శ్రీ యోగ సిద్ధి ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంటా



కంచరపాలెం (విజయభాను న్యూస్): అక్రమంగా అరెస్ట్ అయిన జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు త్వరలో విడుదల కావాలని కోరుకుంటూ మాజీ మంత్రి, విశాఖ ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యుడు గంటా శ్రీనివాసరావు మంగళవారం విశాఖ ఉత్తర నియోజకవర్గం 54వ వార్డు పరిధిలోని ఐదో పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద గల శ్రీ యోగ సిద్ధి ఆంజనేయ స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ ఏదైతే అక్రమంగా అరెస్టయి నెల రోజులు పైగా కావస్తున్న చంద్రబాబు నాయుడు ఆరోగ్యంగా ఉండాలని త్వరలో విడుదల కావాలని కోరుకుంటూ రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు ఈరోజు దేవాలయాల్లో, చర్చల్లో, మసీదుల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం లో 54వ వార్డులో శ్రీ యోగసిద్ధి అభయాంజనేయ స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం

జరిగింది.ఏదైతే పదేళ్ల క్రితం ఆర్థిక నేరాలతో అరెస్టయి బెయిల్ పై వచ్చిన అవినీతిపరుడు ఆర్థిక నేరాలపై అరెస్టై శిక్ష అనుభవించిన జగన్ అధికారం ఏలుతుంటే, నీతిపరుడు 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ అనుభవం గల మహనీయుడు 14 ఏళ్లు పరిపాలన చేసి 14 ఏళ్లు ప్రతిపక్ష నేతగా ఉండి ఎంతో అనుభవం గల చంద్రబాబు నాయుడు నేడు అరెస్టు అయి రిమాండ్లో ఉన్నారు, ఫెడరల్ క్యాస్ట్రో చెప్పినట్టుగా అవినీతిపరులు రాజమేలుతుంటే నీతిపరులు జైలు పాలు అవుతారనే విధంగా ఈరోజు జగన్మోహన్ రెడ్డి వైనం ఉంది. నిన్న వైయస్సార్సీపి పార్టీ వారి విస్తృత స్థాయి సమావేశంలో జగన్మోహన్ రెడ్డి జోక్స్ వేశారు, ఆ జోక్స్ విని మహిళలు నవ్వుకుంటున్నారు, అంటే చంద్రబాబు నాయుడు అరెస్టు అయిన సంగతి జగన్మోహన్ రెడ్డి కి తెలియదంట జగన్మోహన్ రెడ్డికి తెలియకుండానే అధికారులు అరెస్టు చేశారని చెప్పడం హాస్యాస్పదం.ఏదో విధంగా చంద్రబాబు నాయుడు గారిని అరెస్టు చేయాలని రాజకీయ కక్షతో అధికారులను ఆదేశించి అక్రమంగా అరెస్టు చేయించిన జగన్మోహన్ రెడ్డికి అధికారులు వారికి మాత్రమే నిర్ణయం తీసుకొని అరెస్టు చేశారని ఎంతవరకు సమంజసం జగన్మోహన్ రెడ్డి కనుసనల్లోనే ఉన్న అధికారులు ఏ విధంగా ఆయనకు తెలియకుండా అరెస్ట్ చేస్తారని ఈ సందర్భంగా ప్రశ్నిస్తున్నాను.స్కిల్ డెవలప్మెంట్ అనేది ఒక ప్రొసీజర్ ప్రకారంగానే అన్ని రకాల అనుమతులు తీసుకొని సిమెన్స్ కంపెనీ వారు పెట్టుబడులు పెట్టడం జరిగింది. చంద్రబాబు నాయుడు క్యాబినెట్లో కలిసి పనిచేసిన అనుభవం నాకు ఉంది, ఎక్కడ కూడా ఏ పథకంలో గానీ ఏ సిస్టం లోగాని ప్రొసీజర్ లో గాని ఎటువంటి అవినీతికి తావు లేకుండా ఒక నీతి నిజాయితీగా ప్రతిదాన్ని జాగ్రత్తగా పరిశీలించుకుని చేసే చంద్రబాబునాయుడు అవినీతి చేశారంటే ఎవరు నమ్మరు.మొన్న ఆంధ్ర యూనివర్సిటీలో వైస్ ఛాన్సలర్ మరియు కేంద్ర మంత్రి స్వయంగా చెప్పడం జరిగింది స్కిల్ డెవలప్మెంట్ వలన ఎన్నో ప్రయోజనాలు కలిగాయని ఎంతోమందికి ఉపాధి కలిగిందని చెప్పడం జరిగింది సాక్షాత్తు జగన్ మోహన్ రెడ్డి 2020 జనవరిలో ఒక న్యూస్ లెటర్ రిలీజ్ చేశారు, స్కిల్ డెవలప్మెంట్ అనేది నెంబర్ వన్ గా పేర్కొనడం జరిగింది, అంటే కేవలం అవినీతి అక్రమంగా చంద్రబాబునాయుడు అరెస్టు చేయాలని ఉద్దేశంతోనే రాజకీయ కక్షతోనే తాను జైల్లో ఉన్నాను కాబట్టి తాను శిక్ష అనుభవించాను కాబట్టి చంద్రబాబు నాయుడు కూడా శిక్ష అనుభవించాలని దురుద్దేశంతోనే అక్రమ కేసు పెట్టడం జరిగింది.బస్సు యాత్ర గురించి మాట్లాడితే తాను పదవిలోకి రాకముందు చేసిన పాదయాత్రలా నేడు బస్సు యాత్ర చేయాలి, ఆంక్షలు మధ్య నిబంధనల మధ్య బస్సు యాత్రను చేసి ప్రజలను మభ్యపెట్టడానికి తప్ప ఇది ప్రజలకి ఏ రకంగానూ ఉపయోగకరం కాదని ప్రజలకి ఈ నాలుగున్నర ఏళ్ల లో జగన్ ప్రభుత్వం చేసిన అవినీతి అక్రమాల గురించి కూలంకషంగా తెలుసని, త్వరలోనే జగన్మోహన్ రెడ్డి అతి భారీ మూల్యం చెల్లించుకోబోతున్నారని రాబోయే రోజుల్లో రాబోయే ఎన్నికల్లో జనసేన, తెలుగుదేశం పార్టీల కలయికతో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయి రాష్ట్రాన్ని సుభిక్ష, సురక్ష పాలన చేస్తారని ఆశిస్తూ.త్వరలో చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా విడుదలై, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆ యోగసిద్ధి ఆంజనేయ స్వామి వారిని వేడుకుంటున్నాము.ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ ఇన్చార్జి విజయ్ బాబు, విశాఖ ఉత్తర నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త పసుపులేటి ఉషాకిరణ్,జనసేన డాక్టర్స్ సెల్ ప్రెసిడెంట్ బొడ్డేపల్లి రఘు, 54 వ వార్డు మాజీ కార్పొరేటర్ పెంటకోట త్రినాథ రావు, 54 వార్డు కార్యదర్శి శేఖర్, జిల్లా పార్లమెంటరీ సెక్రెటరీ వై.వి.వి ఆదినారాయణ,51వ వార్డ్ నాయకులు సనపల కీర్తి, బొడ్డేపల్లి లలిత, విశాఖ ఉత్తర నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయులకు విద్యా డిజిటల్ పరికరాల వినియోగంపై అవగాహన కార్యక్రమం

భీమునిపట్నం: విజయభాను న్యూస్ పాఠశాల విద్యను బలోపేతం చేస్తూ విద్యార్థులలో ప్రగతి సాధించుటకు ప్రభుత్వం సరఫరా చేసిన డిజిటల్ పరికరాలైన ఇంటరాక్టివ్ ప్లాట్ ప్యానెల్స్ స్మార్ట్ టీవీలు బైజుస్ టాప్స్ లను వివేచనతో వినియోగించాలని విశాఖపట్నం జిల్లా డిప్యూటీ విద్యాశాఖ అధికారి ఏ గౌరీ శంకర్ అన్నారు భీమిలి మండలం లో పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు విద్యా డిజిటల్ పరికరాల వినియోగంపై ప్రభుత్వ డైట్లో ఏర్పరిచిన అవగాహన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డిజిటల్ డివైస్ జిల్లా నోడల్ అధికారి సత్య మహేష్ భీమిలీ మండలం లోని ప్రధానోపాధ్యాయులందరకు విద్యా డిజిటల్ పరికరాలను వినియోగించే పద్ధతులను సమస్యలు వచ్చినప్పుడు పరిష్కరించే మార్గాలను వివరిస్తూ, తీవ్రమైన సాంకేతిక సమస్యలు ఎదురైనప్పుడు సంప్రదించవలసిన నిపుణుల వివరాలను ఆయన తెలియజేశారు. ప్రతి పరికరాన్ని ఏఏ కార్యక్రమాల కోసం ఏ విధంగా వినియోగించాలో పిపిటి ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డైట్ ప్రిన్సిపాల్ యల్. సుధాకర్ ఎంఈఓ శివరాణి డైట్ అధ్యాపకుడు సిఏ సోమయాజులు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన మానసిక ఆరోగ్య వారోత్సవాలు

విశాఖపట్నం(విజయభాను న్యూస్) : ప్రభుత్వ మానసిక వైద్యశాల, (చిన వాల్తేరు) విశాఖపట్నం మరియు విశాఖ మానసిక వైద్యుల సంఘం అంతర్జాతీయ మానసిక ఆరోగ్య దినోత్సవం ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా ఉదయం సాగర తీరాన అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఫ్లాష్ మాబ్, నాటకాల ద్వారా మెడికల్, నర్సింగ్ విద్యార్థులు మానసిక ఆరోగ్యం ప్రాముఖ్యత, వివక్ష నిర్మూలన అనే సందేశం అందించారు. అనంతరం సభలో ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జి మరియు జిల్లా న్యాయ సాధికార సంస్థ ఆ తరువాత ప్రభుత్వ మానసిక వైద్యశాలలో జరిగిన కార్యదర్శి యం. వెంకట శేషమ్మ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర) వైద్యకళాశాల మానసిక వైద్య విభాగాధిపతి డా. డి. విజయలక్ష్మి, విశాఖ వైద్యుల సంఘం అధ్యక్షులు డాక్టర్ జి. సురేష్ కుమార్, ఎమిరేటస్ ప్రొఫెసర్ రెడ్డి విశాఖ మానసిక వైద్యుల సంఘం కార్యదర్శి,డాక్టర్ మాధవీలత, సిఐ కె రామారావు, ఫోర్ టౌన్ సి.ఐ. యస్.విజయ కుమార్ ప్రసంగించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మానసిక ఆరోగ్యం. ప్రాముఖ్యత, మానసికి తోగుల హక్కులు, వారికి మానసిక ఆరోగ్య సంరక్షణ చట్టం. 2017 కల్పిస్తున్న సదుపాయాలు, వారికి సేవలు కల్పించడంలో ఉన్న ఇబ్బందులు వంటి పలు విషయాలు చర్చించారు. మానసిక ఆరోగ్యం ఒక స్వాతిక మానవ హక్కు అనే ఈ సంవత్సరం నినాదం ప్రాముఖ్యత తెలిపారు.ఈ సందర్భంగా అక్టోబర్ 4 నుండి 10 వరకు నిర్వహించిన మానసిక ఆరోగ్య వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన పలు పోటీలలో విజేతలైన పోస్ట్ గ్రాడ్యుయేట్ మరియు నర్సింగ్ విద్యార్థులకు బహుమతి ప్రధానం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన పోస్టర్లు, నినాదాలతో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి, వైద్యులు, వైద్య విద్యార్థులు, నర్సింగ్ సిబ్బంది, రోగుల బంధువులు పాల్గొన్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.వి.రామి రెడ్డి జాతీయ స్థాయిలో న్యూఢిల్లీ లో జరుగుతున్న అంతర్జాతీయ మాననికి దినోత్సవం కార్యక్రమానికి ఆరోగ్య ఆసుపత్రి, తరుపున ప్రతినిధిగా హాజరయ్యారు.

హిమోగ్లోబిన్ యంత్రం పై శిక్షణ

పాల్గొన్న సిహెచ్ఓ బీజేవీ ప్రసాదు, యమ్ ఎల్ హెచ్ పి లు,ఇతర సిబ్బంది

అనకాపల్లి జిల్లా నర్సీపట్నం, నియోజకవర్గంలో గొలుగొండ మండలంలో ఉన్న వైద్య సిబ్బంది కి హిమోగ్లోబిన్ యంత్రం వినియోంచడం,రక్త శాతాన్ని గుర్తించడం పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారని సీహెచ్ ఓ బిజేవి ప్రసాద్ తెలిపారు.

మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో హైదరాబాద్ నుంచి వచ్చిన టెక్నీషియన్ అనిల్ అవగాహన కలిగించడం జరిగింది.యమ్ ఎల్ హెచ్ పి లు,ఏయన్ యం లు పాల్గొన్నారు.

అన్నదానం

భీమునిపట్నం : విజయ భాను న్యూస్ భీమిలీ గ్రామదేవత శ్రీ నూలమ్మ అమ్మవారి ఆలయం వద్ద మంగళవారం ఆలయ వంశపా రపర్య అర్చకులు లేటు చౌదరి సత్యారావు గారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల ఆర్థిక సహాయం తో అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. ఆలయ వంశపా రపర్య అర్చకులు చౌదరి సత్యరాజు, చౌదరి నూక వెంకటేష్ మారుతి లు మాట్లాడుతూ సుమారు నాలుగు నెలల నుండి ప్రతి మంగళవారం ఈ అన్నదాన కార్యక్రమంను నిర్వహిస్తున్నామని అమ్మవారి భక్తులు దన సహాయంతో ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అమ్మవారి దర్శనం కి వచ్చిన భక్తులకు అన్న దాన టోకెన్లు ప్రతీ మంగళవారం ఇస్తున్నామని భక్తులు వినియోగించు కోవాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమం లో కె ముత్యాల రావు, కోనాడ రాజశేఖర్, వి రాజేష్ ,సందీప్ సూరి తదితరులు పాల్గొన్నారు

విజయభాను సంపాదకీయం

చరిత్రలో కొత్త అధ్యాయం

చైనా వేదికగా జరిగిన ఆసియా క్రీడల్లో 107 పతకాలు సాధించిన భారత ఆటగాళ్లు దేశ క్రీడా చరిత్రలో కొత్త అధ్యాయం లిఖించారు. హాంగ్ జౌ లో గత నెల 23న అద్భుతంగా ఆరంభమైన ఆసియా క్రీడలు ఆదివారం ముగియగా మన దేశం 28 స్వర్ణాలు, 38 రజతాలు, 41 కాంస్యాలను తన ఖాతాలో వేసుకొని అత్యుత్తమ సామర్థ్యాన్ని ప్రదర్శించడం హర్షణీయం. దేశానికి పతకాలు సాధించి పెట్టిన అథ్లెట్లు అభినందనీయులు. 2018లో 70 పతకాలు సాధించగా సెంచరీ దాటాలన్న లక్ష్యంతో మన 665 మంది అథ్లెట్ల బృందం అనుకున్న దానికన్నా ఏడు పతకాలు ఎక్కువే సాధించింది. ఈ విజయం వెనుక క్రీడాకారుల అకుంఠిత దీక్ష, పట్టుదల, కృషి ఎంతో ఉంది. గత ఆసియాడ్ కంటే 37 పతకాలు ఎక్కువ సాధించి నాల్గవ స్థానంలో నిలవడం గొప్ప విషయం. అథ్లెటిక్స్, ఆర్చరీ, రోయింగ్, షూటింగ్, కబడ్డీ, హాకీ, క్రికెట్, స్క్వాడ్, టేబుల్‌టెన్నిస్ తదితర క్రీడల్లో మన వాళ్లు అంచనాలకు మించి రాణించారు. క్రికెట్‌లో మనకు ఛాంపియన్‌సిప్ రావడం గర్వకారణం. పతకాల సాధనలో తెలుగు క్రీడాకారులు గణనీయమైన పాత్ర పోషించడం సంతోషించదగిన విషయం.

ఆసియా క్రీడలు ప్రపంచంలో ఒలింపిక్స్ తర్వాత అతిపెద్ద బహుళ క్రీడల ఈవెంట్. హాంగ్ జౌలో 45 దేశాల నుంచి 40 రకాల క్రీడల కోసం 12 వేల మందికిపైగా అథ్లెట్లు పాల్గొన్నారు. పతకాల జాబితాలో 383 పతకాలతో చైనా మొదటి స్థానంలో నిలవగా రెండవ స్థానాన్ని జపాన్, మూడవ స్థానాన్ని దక్షిణ కొరియా దక్కించుకున్నాయి. ఎప్పుడో 1951లో మన దేశం రెండవ స్థానాన్ని, 1962లో మూడవ స్థానాన్ని దక్కించుకుంది. తదుపరి ఇప్పుడు ఇన్నేళ్లకు నాల్గవ స్థానం వచ్చింది. మన ఆటగాళ్లు ప్రదర్శించిన ప్రతిభ మరో ఎనిమిది మాసాల్లో జరిగే పారిస్ ఒలింపిక్స్‌కు ప్రేరణ అవుతుందని ఆశించవచ్చు. టోక్యో ఒలింపిక్స్‌లో మనకు ఒక పసిడి, రెండు రజతాలు, నాలుగు కాంస్యాలు లభించాయి. ఒక విధంగా చెప్పాలంటే ఒలింపిక్స్‌లో భారత్ ప్రదర్శన పేలవంగానే ఉంటోంది. ఆసియా క్రీడల్లో అథ్లెటిక్స్‌లో మన వాళ్లు ఆరు స్వర్ణాలు, 14 రజతాలు, 9 కాంస్యాలతో సత్తా చాటారు. భారత్ బలంగా ఉన్న మరో క్రీడ షూటింగ్. ఏడు స్వర్ణాలు, తొమ్మిది రజతాలు, ఆరు కాంస్యాలతో మంచి ప్రోత్సాహాన్నిచ్చింది. రెజ్లింగ్, బాక్సింగ్, రోయింగ్, సెయిలింగ్, బ్యాడ్మింటన్‌లో సైతం ఆశలు చిగురిస్తున్నాయి. తగిన రీతిలో సన్నద్ధమయితే పతకాల సాధన పెద్ద కష్టమేం కాదని ఆసియన్ గేమ్స్ ద్వారా నిరూపితమైంది.

ఏ విషయాన్నైనా తన గొప్పతనంగా ప్రచారం చేసుకోవడం మోడీ ప్రభుత్వానికి అలవాటైన విద్య. ఆసియన్ గేమ్స్‌ను సైతం అదే విధంగా వాడుకుంటోంది. వాస్తవానికి ఆసియా క్రీడల్లో చైనా గత నాలుగు దశాబ్దాలుగా తిరుగులేని ఆధిక్యతను ప్రదర్శిస్తోంది. 1982లో మొదటిసారి జపాన్‌ను వెనక్కినెట్టి మొదటి స్థానం ఆక్రమించినప్పటి నుంచి 11 పర్యాయాలుగా నెంబర్ వన్ స్థానాన్ని నిలబెట్టుకుంటోంది. టోక్యో ఒలింపిక్స్‌లోనూ ఒక్క పసిడి పతకం తేడాతో అమెరికా తర్వాతి స్థానంలో నిలిచింది. అందుక్కారణం అక్కడి ప్రభుత్వం క్రీడలకిచ్చే ప్రోత్సాహమని ప్రపంచం యావత్తు వక్కాణిస్తోంది. కానీ మన దేశంలో పరిస్థితి అందుకు పూర్తి భిన్నం. బడ్జెట్‌లో స్పోర్ట్స్ కేటాయింపు ఎక్కడో చివరన నామమాత్రంగా ఉంటుంది. పలు రాష్ట్రాల్లోనూ ఇదే పరిస్థితి. కె.జి. నుంచే కంప్యూటర్, ఎంసెట్, కోచింగ్‌లతో బాలల మెదళ్లను కలుషితం చేస్తున్న కార్పొరేట్-ప్రైవేటు విద్యా వ్యవస్థ తామరతంపరలా పుట్టుకొచ్చాక ఆట స్థలాలు, ఆటలకు స్థానం లేదు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులుండవు. కనీస మౌలిక వసతులు కల్పించకుండా ఒలింపిక్స్‌లో రాణించాలన్న ఆశ అత్యాశే అవుతుంది. పతకాలు సాధించి దేశ ప్రతిష్టను ఇనుమడింప జేసిన మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపుల వ్యవహారం తెలిసిందే. రెజ్లర్లు రోడ్డెక్కినా, చివరికి పతకాలు తిరిగి ఇచ్చేస్తామన్నా నిందితుడైన తమ పార్టీ ఎం.పి.పై మోడీ ప్రభుత్వం ఈగ వాలకుండా రక్షిస్తోంది. బిసిసిఐ సహా వివిధ క్రీడల అసోసియేషన్లు, సంస్థల్లో రాజకీయ జోక్యం, అవినీతి, బంధుప్రీతి, ఆశ్రితపక్షపాతం, వేధింపులు, లలిత్ మోడీ వంటి వారి ఉదంతాలు, డోపింగ్‌లు, మ్యాచ్ ఫిక్సింగ్‌లు క్రీడాకారులు దూరం కావడానికి కారణమవుతున్నాయి. మన వాళ్లలో ప్రతిభకు కొదవ లేదని ఆసియా క్రీడలు తేటతెల్లం చేశాయి. ప్రభుత్వ ఇతోధిక ప్రోత్సాహం, మౌలిక వసతులు ఉంటే ఏదైనా సాధిస్తారు. ప్రభుత్వాలు ఈ తర్కాన్ని మర్చిపోవడం వారి ఉద్దేశపూరిత బాధ్యతారాహిత్యానికి నిదర్శనం.

శ్రీ దుర్గాదేవి నవరాత్రుల మహోత్సవంలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పందిరి రాట

భీమునిపట్నం : విజయభాను న్యూస్ : శ్రీ దుర్గాదేవి నవరాత్రుల మహోత్సవంలో బాగంగా మంగళ వారం మజ్జివలస గ్రామంలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పందిరి రాట వేసారు ఈ కార్యక్రమంని ఉద్దేశించి ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఏట లాగే ఈ నెల 15 నుండి 23 దసరా సోమవారం వరకు ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు.ప్రతి రోజు అమ్మవారికి ప్రత్యేక. అలంకారణ, కుంకుమ పూజాకార్యక్రమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు,వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు,విద్యుత్ అలంకారణ మరియు అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ కార్యక్రమం ప్రారంభించి నేటికీ 22 సంవత్సరాలు అవుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భవానిలు, మహిళలు, భక్తులు మరియు ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గ్రావెల్ అక్రమంగా తరలించలేదు

అర్ డి ఓ ఎస్ భాస్కర్ రెడ్డి

భీమునిపట్నం : విజయభాను న్యూస్ భీమిలి నియోజవర్గ పరిధిలో కొండల పై తవ్విన గ్రావెల్ అక్రమంగా తరలించలేదని భీమిలి పద్మనాభం ఆనందపురం మండలాల్లో జగనన్న కాలనీలకు సంబంధించిన 60 వేల ఇళ్ల స్థలాల లేఔట్లకు మాత్రమే ఉపయోగించినట్లు భీమిలీ అర్ డి ఓ ఎస్ భాస్కర్ రెడ్డి తెలిపారు. ఆర్డిఓ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రావెల్ మాఫియా పేరుతో ఈ నెల 8 న ఒక వార్తా పత్రికలో వచ్చిన వార్తలో నిజం లేదని చెప్పారు మూడు మండలాల్లో ఉన్న జగనన్న కాలనీలకు సంబంధించిన ఇళ్ళ స్థలాల లే అవుట్ లకు వినియోగించారని అన్నారు అక్రమంగా గ్రావెల్ తవ్వినట్లయిన కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు

జీ వి ఎం సీ 2వ వార్డు సంతపేట రెడ్డిక వీధిలో జగనన్న ఆరోగ్య సురక్ష

భీమునిపట్నం : విజయ భాను న్యూస్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జీ వి ఎం సి రెండో వార్డ్ సంతపేట రెడ్డికి వీధిలో ఇంటింటి సర్వే నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ శిల్లా వంశీ రెడ్డి, జగన్నాథ ఎల్లాజీ, చెట్ల ఎల్లయ్య రెడ్డి, నమ్మి భాష, చెట్ల అప్పల సూరమ్మ, సచివాలయ ఏ ఎన్ ఎం, వైద్య విభాగ సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్వాడి ప్రదర్శనలు అద్భుతం

కొమరవోలు సర్పంచ్ గొర్లె రమణమ్మ , సూపర్వైజర్ హైమావతి

అనకాపల్లి జిల్లా రోలుగుంట : మండలంలోని కొమరవోలు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఇక్కడ అంగన్వాడి కార్యకర్తలు కృష్ణవేణి, అనంత, జయ ఏర్పాటు చేసిన పౌష్టికాహార ప్రదర్శన ఎంతో అద్భుతంగా ఉందని స్థానిక సర్పంచ్ గొర్లె రమణమ్మ కొనియాడారు. ప్రత్యేకించి సర్పంచ్ గొర్లె రమణమ్మ, ఎంపిటిసి వెంకట రామన్న, ఉప సర్పంచ్ బోశెం వెంకటలక్ష్మి, ఐసీడీఎస్ సూపర్వైజర్ హైమావతి, తదితరులు స్టాళ్లను సందర్శించారు. అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారితో పాటు డాక్టర్ ధనలక్ష్మి ఇతర అధికారులు స్టాళ్లను పరిశీలించారు. గర్భిణీ స్త్రీలకు బాలింతలకు అందిస్తున్న వైయస్సార్ కిట్లను, 18 రకాల పిండి వంటలను, ఆకుకూరలు, కాయ కూరలను, వీరు ప్రదర్శనలో ఉంచారు. వచ్చిన వారంతా ఇటువంటి పౌష్టికాహారం తీసుకుంటే రోగాల బారిన పడకుండా కాపాడుకోవచ్చని రోగ నిరోధక శక్తిని పెంచుకోవచ్చని వారు ప్రజలకు తెలియజేశారు.

సమకాలీనం

తెలుగు భాష

ప్రేమ చూపు మాటలతో తెలుగు భాష
తెనుగు పదాలల్లికతో చనువులాట
తేట తెలుగు కదలికలు నదములుగ
తెలుగువారి నోట పదములు బాగ.
ప్రతి యింట వారు ఆరాధన తెలుగు తల్లిని
ప్రతి ఊరువారు భాషించే తెలుగు భాషని
రాత - మాట- పాటలు తెలుగు కళలుగ
తోరణాలు తోవలు - తెలుగు ముంగిట.
శ్రీ కృష్ణ దేవరాయ తెలుగు సేవ
మొల్లరాతలో తెలుగు మధురం
భావకవిత స్వరాలు దేవులపల్లి
తెలుగుపాట తీపిదనం సి.నా.రె.
కూడికతో అక్షరాలు కుమ్మరించి
కలంపట్టి చేతితో అక్షరపట్టి
రాతిని మలిచి ప్రాణం పోసే
అమరశిల్పి జక్కన చార్య.
అచ్చ తెలుగు రూపకాలు
రంగుల తైలం
కుంచునుండి జారాడె బొమ్మల రూపం

రచన: మజ్జి శ్యామసుందరరావు

పంచాంగం

ద్వాదశి సా. 5.17 మఘ ఉ. 9.41 వ.సా. 6.32ల 8.18	బుధవారం 11-10-2023

మేషం : ప్రైవేటు సంస్థలలోని వారికి యాజమాన్యంతో ఏకీభావం లోపిస్తుంది. భార్య, భర్తల మధ్య మనస్పర్థలు సమసిపోతాయి. వైద్య రంగాల్లోనివారికి శస్త్రచికిత్సల సమయంలో ఏకాగ్రత అవసరం. స్త్రీలకు పనివారలతో సమస్యలు తలెత్తినా నెమ్మదిగా సమసిపోతాయి. **వృషభం** : ఉద్యోగస్తులు, రాజకీయ నాయకులు సభలు, సమావేశాలలో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకటు కుంటారు. కానివేళలో ఇతరుల రాక ఇబ్బంది కలిగిస్తుంది. మీ సంతానం కోసం నూతన పథకాలు రూపొందిస్తారు. కళాకారులకు, రచయితలకు, పత్రికా రంగంలో వారికి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. **మిధునం** : ఉపాధ్యా యులకు విద్యార్థుల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది జాగ్రత్త వహించండి. స్త్రీలకు అయిన వారి రాక సంతోషం కలిగిస్తుంది. సిమెంటు, కలప, ఐరన్, ఇటుక, ఇసుక వ్యాపారులకు కలిసిరాగలదు. మానసిక ఆందోళనవల్ల పెద్దల ఆరోగ్యం విషయంలో సంతృప్తి కానరాదు. విద్యార్థినులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం క్షేమ దాయకం. **కర్కాటకం** : ఆకస్మిక ప్రయాణాలు వాయిదా పడ తాయి. నిరు ద్యోగులు ఒక ప్రకటన పట్ల ఆకర్షితులవుతారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. స్థిరాస్తుల కొనుగోలు యత్నాలు అను కూలిస్తాయి. **సింహం** : స్త్రీలతో సంభాషించేటపుడు సంయ మనం పాటిం చండి. ప్రయాణాల్లో అధిక శ్రమ ఎదుర్కొనక తప్పదు. ప్లీడర్లకు, ప్లీడర్ గుమస్తా లకు వృత్తిపరమైన చికాకులు తప్పవు. పోస్టల్, ఎల్.ఐ.సి, ఏజెంట్లకు పురోభివృద్ధి. కట్టడాల అక్రమాల నిర్మాణంలో సమస్యలను ఎదుర్కొంటారు. నోరు అదుపులో ఉంచుకోవడం శ్రేయస్కరం. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృప్తిగా సాగుతాయి. **కన్య** : స్త్రీలతో సంభాషించేటపుడు సంయమనం పాటించండి. ప్రయాణాల్లో అధిక శ్రమ ఎదు ర్కొనక తప్పదు. ప్లీడర్లకు, ప్లీడర్ గుమస్తాలకు వృత్తిపరమైన చికాకులు తప్పవు. పోస్టల్, ఎల్.ఐ.సి, ఏజెంట్లకు పురోభివృద్ధి. వ్యవసాయ, తోటల రంగాల వారికి నూతన ఆలోచనలు స్ఫురిస్తాయి. ఖర్చులు అధికమవుతాయి. **తుల** : స్త్రీలతో కలహములు, అన్ని కార్యముల యందు విఘ్నములు ఎదుర్కొంటారు. కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటి పైనే శ్రద్ధ వహించండి. పత్రికా సిబ్బందికి వార్తల ప్రచురణలో పునరాలోచన మంచిది. ఏ వ్యక్తితీ అతి చనువు ఇవ్వటం మంచిది కాదు. రుణాలు, పెట్టుబడుల కోసం ప్రయత్నిస్తారు. **వృశ్చికం** : కుటుంబ అవసరాలకు, మీ సంతానం కోసం ఫీజులు, బిల్లులవు చెల్లిస్తారు. వృత్తుల్లో వారికి గుర్తింపు లభిస్తుంది. ముక్కుసూటిగా పోయే మీ తీరు ఇబ్బందులకు దారితీస్తుంది. ప్రింటింగ్, స్టేషనరీ రంగంలోని వారికి పనివారలతో చికాకులను ఎదుర్కొంటారు. **ధనుస్సు** : ఉద్యోగస్తులకు అధికారుల తీరు నిరుత్సాహం కలిగిస్తుంది. ఒక అవసరానికి ఉంచిన ధనం మరో ఖర్చుకు వినియోగించవలసి వస్తుంది. స్త్రీలు తేలికగా మోసపోయే ఆస్కారం కలదు. కాంట్రాక్టర్లకు, బిల్డర్లకు ఒత్తిడి, పనివారలతో చికాకులు తప్పవు.. **మకరం** :ఉపాధ్యాయులకు నూతన వాతావరణం, పరిస్థితులు ఆందోళన కలిగిస్తాయి. సంఘంలో పలుకుబడి గల వ్యక్తుల సహకారంతో మీ పనులు సాను కూలమవుతాయి. ఒంటెత్తు పోకడ మంచిది కాదని గమనించండి. **కుంభం** : గృహంలో నూతన వస్తువులను అమర్చు కోగలుగుతారు. వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు తొలగిపోతాయి. వస్త్ర, బంగారం, వెండి ఫ్యాన్సీ వ్యాపారాల్లో పోటీతత్వం అధికంగా ఉంటుంది. **మీనం** : ప్రింటింగ్ రంగాల వారికి బకా యిల వసూళ్ళలో శ్రమాధిక్యత, ప్రయాసలు తప్పవు. బంధువులకు పెద్దమొత్తంలో ధనసహాయం చేయునపుడు పునరాలోచన అవసరం. దైవ కార్యక్రమాల్లో పాల్గొంటారు.

భక్తుల పాలిట పెన్నిధి కర్మన్‌ఘాట్ ఆంజనేయస్వామి

సంకీర్తన

శ్రీఆంజనేయస్వామి భక్తులపాలిట పెన్నిధి. నిత్యం రామ ధ్యానంలో వుండే ఆయనను స్మరిస్తే అన్ని రకాల భూత, ప్రేత, పిశాచ భయాలను పోగొడతాడు. ధ్యానముద్రలో స్వయంభువుగా వెలిసిన శ్రీ ఆంజనేయస్వామి అవతరించిన క్షేత్రమే హైదరాబాద్‌లోని కర్మన్‌ఘాట్ ఆలయం. వందల ఏళ్ల నుంచి భక్తులను దీవిస్తూ ధ్యానముద్రలో వున్న అంజ నాసుతుని దర్శనాన్ని చేసుకుంటే అన్ని రకాలుగా మంచి ఫలితాలు లభిస్తాయి.

ముఖ్యంగా సంతానం లేనివారు స్వామిని దర్శించి నిండుమనస్సుతో ప్రార్థిస్తే సంతానం కలుగుతుందని పెద్దలు చెబుతారు.

రెండో ప్రతాపరుద్రునికి దర్శనం..

క్రీ.శ. 1148లో కాకతీయ సామ్రాజ్యాన్ని పరిపాలించే రెండో ప్రతాపరుద్రుడు వేటాడుతూ అలసి ఇక్కడ ఒక రాయిపై విశ్రమిస్తాడు. కాసేపటికి అతనికి పులి గాండ్రింపు శబ్దాలు వినిపించడంతో అప్రమత్తుడ్కై విల్లంబులు ధరించి అక్కడకు వెళుతాడు.

అక్కడ ఏమి కనిపించకపోవడంతో తిరిగి రాయి వద్దకు వస్తాడు. మళ్లీ పులి గాండ్రింపు వినరావడంతో తిరిగి గాలిస్తాడు. అప్పుడు కూడా ఎలాంటి జంతువు కనిపించలేదు. అదే సమయంలో రామశబ్దం రావడంతో చేతులు జోడించి ఆ అదృశ్యమూర్తిని ప్రార్థిస్తాడు. ధ్యానం చేస్తే దర్శనమిస్తానని ఆ మూర్తి స్వరం వినిపిస్తుంది. దీంతో రాజు అక్కడ ఏకాగ్రతతో ధ్యానం చేస్తాడు. కొద్దిసేపటికి ఇక లే నాయనా అంటూ స్వరం వినిపించడంతో రాజు కళ్లు తెరిచి ఆ శబ్దం వచ్చిన చోట వెతకగా ధ్యానాంజ నేయస్వామి విగ్రహం లభ్యమైంది.

పరమానందభరితుడ్కైన రాజు ఆ విగ్రహానికి పూజలు చేసి కోటకు తిరిగి వెళ్లిపోతాడు. ఆ రాత్రి కలలో స్వామివారు అతనికి ప్రత్యక్షమై తనకు ఆలయం నిర్మించమని ఆదేశిస్తారు. స్వామి అనుజ్ఞ ప్రకారం ఆలయాన్ని నిర్మించినట్టు చారిత్రక ఆధారాలు తెలుపుతున్నాయి. స్వామివారిని అనంతరం కాకతీయ రాజులందరూ ఇష్టదైవంగా పూజించడంతో క్షేత్ర మహిమ అన్ని ప్రాంతాలకు వ్యాపించడంతో భక్తులు వేల సంఖ్యలో స్వామి దర్శనానికి వచ్చేవారు.

స్వామివారే హెచ్చరించారు..

17వ శతాబ్దంలో గోల్కొండ సామ్రాజ్యాన్ని మొగల్ పాలకుడు ఔరంగజేబ్ స్వాధీనం చేసుకున్నాడు. అతని సైన్యంలోని కొందరు ధ్యానాంజనేయస్వామి ఆలయం వద్దకు చేరుకొని ఆలయాన్ని ధ్వంసం చేసేందుకు యత్నించారు. అయితే స్వామి దివ్యశక్తితో వారు విజయం సాధించ లేకపోయారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఔరంగజేబ్ స్వయంగా దాడికి దిగాడు. ఈ క్రమంలో ఆలయం వద్దకు చేరుకోగా ఆలయం నుంచి పెద్ద స్వరంతో 'మందిర్ తోడ్‌నా హైతో పహలె తుమ్ కరో మన్‌ఘట్'(ఆలయాన్ని ధ్వంసం చేయాలనుకుంటే మనస్సును గట్టిగా చేసుకో) అని పలికింది. దీంతో ఔరంగజేబ్ తనకు కనపడమని కోరగా తాటిచెట్టు కంటే ఎత్తైన రూపం కనిపించడంతో అతను భీతిల్లి వెనుదిరిగాడు. కరో మన్‌ఘట్ అన్న పేరే కర్మన్‌ఘాట్‌గా మారింది.

నిత్యపూజలు

స్వామివారి ఆలయంలో నిత్యపూజలు జరుగు తుంటాయి. రోజూ వందలాది మంది భక్తులు స్వామి వారి దర్శనం కోసం వస్తుంటారు. ఈ ఆలయ ప్రాంగణంలో పలు ఉపాలయాలను నిర్మించారు.

ప్రశాంతమైన వాతా వరణంలో వుండే ఆలయంలో స్వామివారి మూలవిరాట్ విగ్రహాన్ని దర్శించుకుంటే మనసుకు ప్రశాంతత చేకూరు తుంది. కొత్తగా కొనుగోలు చేసిన మోటార్ వాహనాలకు ఇక్కడ పూజ చేయిం చడం సంప్రదాయం. నిత్యం అనేక వాహనాలకు శకట పూజ జరుగుతుంది.

ఇలా చేరుకోవచ్చు

హైదరాబాద్ నగరంలోని ఇన్నర్ రింగ్‌రోడ్డు సమీపంలో ఆలయం వుంది.

దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్‌ల నుంచి చేరుకోవచ్చు.

మీర్‌పేట్, జిల్లెల్లగూడ, నాదర్‌గుల్, ఆర్.ఎన్.రెడ్డినగర్...తదితర శివారు ప్రాంతాలకు వెళ్లే సిటీ సర్వీసులు కర్మన్‌ఘాట్ మీదుగానే వెళుతాయి.

జగనన్న ఆరోగ్య సురక్షతో పేదలకు ఇంటి వద్దే వైద్యం

రాజాం (విజయభాను న్యూస్) : జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత డాక్టర్ తలే రాజేష్ అన్నారు. మంగళవారం మండలంలో పెనుబాక గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలు నిమిత్తం సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ బృహత్తర కార్యక్రమం నిర్వహిస్తున్నారని వివరించారు. వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలు నిమిత్తం సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ బృహత్తర కార్యక్రమం నిర్వహిస్తున్నారని వివరించారు. ప్రజలు అంతా ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బండి నర్సింహులు, సర్పంచ్ బండి బోడమ్మ, ఎంపీటీసీ బింగి కోటేశ్వరి, డాక్టర్లు నరేంద్ర, కోటేశ్వరి, బార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

కొండిబా గ్రామపంచాయతీలో ప్రత్యేక గ్రామసభ

– ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టా కలిగిన ప్రతి కుటుంబానికి 150 రోజులు పని దినాలు కల్పించాలి

– సర్పంచ్ పంచాడి పున్నమ్మ



అనంతగిరి విజయభాను న్యూస్ : అనంతగిరి మండలంలోని కొండిబా పంచాయతీలో మంగళవారం పంచాయతీ సర్పంచ్ పంచాడి పున్నమ్మ ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామసభ ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు కోసం క్లుప్తంగా వివరించి గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై గ్రామస్తులతో చర్చించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వార్షిక ప్రణాళిక రూపొందించి , పనులు గుర్తించి వాటికి తీర్మానం చేసుకున్నారు. కొండపోడు పట్టా కలిగిన ప్రతి కుటుంబానికి ఉపాధి హామీ పథకం లో భాగంగా 150 రోజులు పని దినాలు కల్పించాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాలన్నీ ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేయాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీలు నక్క రవికుమార్, కోర్ర దామోదర్, గ్రామ పెద్ద మనుషులు గుజ్జల మధుసూదన్, పడాల పోతురాజు దురియ సుబ్బారావు, వార్డు మెంబర్లు కొంతేరి శ్యాము, గుబాయి కన్నమ్మ,, గుజ్జల కృష్ణమూర్తి నాయుడు, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ ప్రేమ్చంద్, ఫీల్డ్ అసిస్టెంట్లు భవాని శంకర్ ,లవకుశ, నేచర్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు రామ్మూర్తి, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పంచాయితీ ప్రజలు పలువురు పాల్గొన్నారు.

డిమాండ్స్ నెరవేర్చడానికి కృషి

అనంతగిరి విజయభాను న్యూస్, VOA లకు మద్దతుగా అన్ని రకాల డిమాండ్స్ కు టీడీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే చంద్రబాబు తో మాట్లాడి అన్ని డిమాండ్స్ నెరవేర్చ డానికి కృషి చేస్తానని మాజీ మంత్రి , అరకు నియోజక ఇంఛార్జి, కిడారి శ్రావణ్ కుమార్ మద్దతు తెలిపారు.

స్మశాన వాటికలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఏమ్మెల్యే, కార్పొరేటర్

పరవాడ : 79 వ వార్డు పరిధి అగనంపూడి స్మశాన వాటికలో 97.85 లక్షలరూపాయలతో శంకుస్థాపన చేయడం జరిగినది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి,79 వ వార్డు కార్పొరేటర్ శ్రీరౌతు శ్రీనివాస్ పాల్గొని శంకుస్థాపన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ మాట్లాడుతూ రెండు నెలల క్రితం 50 లక్షలు, మరలా ఇప్పుడు 97 లక్షల గ్రాంటుతో అగనంపూడి స్మశాన వాటికను అభివృద్ధి చేయడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నాయకులు కార్యకర్తలు, ఏఈ,వర్క్ ఇన్స్పెక్టర్, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

సాలూరు విజయభాను న్యూస్ అక్టోబరు 10 : సాలూరు మండలం కందుల పదంలో జగనన్న ఆరోగ్య సురక్ష, జె ఎ ఎస్ కార్యక్రమాన్ని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సురక్ష కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ కోరారు. మంగళవారం సాలూరు మండలం కందుల పదంలో జగనన్న ఆరోగ్య సురక్ష(జెఎఎస్) కార్యక్రమం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జరిగింది జెఎఎస్ కౌంటర్లను, వైద్యులు, సిబ్బంది హాజరు, చికిత్స కోసం వచ్చిన ప్రజలు, వైద్య సేవలను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. వైద్యులు , సిబ్బంది ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని సూచించారు. జగనన్న ఆరోగ్య సురక్ష, జెఎఎస్ కార్యక్రమం నిరుపేదలు, దూర ప్రాంతాల ప్రజలకు ఒక గొప్ప వరమని, నిపుణులైన వైద్యులు తమ వద్దకు వచ్చి వైద్య సేవలు అందించడం జరుగుతుందని వివరించారు. తమ ఇంటివద్దే ఏడు రకాలైన వైద్య పరీక్షలు బీపీ, మధుమేహం, రక్తహీనత, మూత్రం, మలేరియా, డెంగ్యూ, కఫం నిర్వహిస్తున్న సంగతిని కలెక్టర్ గుర్తుచేశారు. సెప్టెంబరు 30 నుండి వచ్చే నెల 10వ తేదీ వరకు 287 వైద్య శిబిరాలు జిల్లాలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లావ్యాప్తంగా 84 మంది ప్రత్యేక వైద్య నిపుణులు పాల్గొంటున్నారని, ఇందులో స్త్రీలకు, చిన్న పిల్లలకు, ఎముకలకు, కంటికి, ఊపిరితిత్తులకు, ముక్కు,గొంతు,చెవికి, చర్మవ్యాధులకు, దంత వైద్య నిపుణులతో పాటు శస్త్ర చికిత్స సేవలు అందించ నున్నట్లు స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదల కోసం ఉచితంగా ఎం జె.సీతారామ్, సాలూరు మెడికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

చంద్రబాబుకోసం ప్రత్యేక పూజలు చేసిన మాజీ మంత్రి కోండ్రు

చీకటి రోజులను తరిమివేసి సీఎం జగన్ కి మంచి బుద్ధి ప్రసాదించాలని కోరారు



రాజాం (విజయభాను) : మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సంపూర్ణ ఆరోగ్యంతో విడుదల కావాలని కోరుతూ మాజీ మంత్రి కోండ్రు మురళీమోహన్ మంగళవారం నాడు రాజాం శ్రీ పోలిపల్లి అమ్మవారి దేవాలయం లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కోండ్రు మీడియాతో మాట్లాడుతూ ఈ సీఎం జగన్ మోహన్ రెడ్డి పాలనలో చీకటి రోజులు వచ్చాయన్నారు. నారా చంద్రబాబు నాయుడు పై అక్రమ స్కిల్ డెవలప్మెంట్ కేసు పెట్టడం హేయమైన చర్య అన్నారు. 45 ఏళ్ళ రాజకీయ జీవితంలో ఎన్నో సంస్కరణలు చారిత్రాత్మక విజయాలు.సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తి ని ఇలాంటి అక్రమాకేసులు సీఎం జగన్ మోహన్ రెడ్డి పెట్టించడం యావత్ భారతం ఖండిస్తుందన్నారు.న్యాయస్థానంలో మన అధినేత చంద్రబాబుని కడిగిన ముత్యంలా తీసుకు వచ్చేందుకు కృషిచేస్తామన్నారు.ఈ నియంత పాలనను అంతం చేద్దాం.రాష్ట్ర భవిష్యత్తు కోసం మళ్ళీ చంద్రబాబుని ముఖ్యమంత్రి ని చేసేవరకు ప్రతీ ఒక్కరం కలిసి కట్టుగా పనిచేస్తామన్నారు.మరో నాలుగు ఆరు మాసాల్లో ఎన్నికలు వస్తున్నాయి.అడ్డగోలుగా కేసులు పెట్టిన ఎవర్నీ వదిలే ప్రశక్తి లేదన్నారు.రాబోయేది తెలుగుదేశం పార్టీ ప్రతీ ఒక్క అధికారి ఎమ్మెల్యే లు మంత్రులు జాగ్రతగా ఉండాలని కోండ్రు హెచ్చరించారు.రాష్ట్రంలో యువతలో చైతన్యం నింపి ప్రజాదరణ పొందుతున్న నారా లోకేష్ పై అక్రమంగా ఇన్నర్ రింగ్ రోడ్ కేసు నమోదు చెయ్యడం హేయమైన చర్యగా అభివర్ణించారు. ఇన్నర్ రింగ్ రోడ్ కు తెలుగుదేశం పార్టీ హయాంలో ఎటువంటి భూమి సేకరించలేదు. ఒక్కరూపాయి కూడా వెచ్చించలేదన్నారు.ఇలాంటి అక్రమ కేసుల్లో ఇరికిస్తున్నారని మాజీ మంత్రి కోండ్రు సీఎం జగన్ పై మండిపడ్డారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కిమిడి అశోక్ కుమార్,గురవాననారాయణ రావు, పొట్టా చిట్టిబాబు,ఎ గదెల బాలమురళీ,టంకాల కన్నం నాయుడు,మజ్జి శ్రీను,ఎస్ రమేష్ కుమార్,ఎల్ కృష్ణమూర్తి,కర్నెన మహేష్ ,ఉత్తర కుమార్,ధనుంజయ,పి గౌరీశ్వరారావు,బెజ్జిపురపు రవి,నీలయ్య మాష్టర్,పిల్లా సత్యంనాయుడు,మరిపి జగన్మోహన్ రావు తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

టూరిజం కార్మికుల యూనియన్ సమ్మె నోటీసు

అనంతగిరి విజయభాను న్యూస్ : డి విజనల్ మేనేజర్ కు ఎ.ఎస్.ఆర్.జిల్లా టూరిజం కార్మికుల యూనియన్ సమ్మె నోటీసు అల్లూరి సీతారా మరాజు జిల్లా పరిధిలో ఉన్న ఏపి.టి.డి.సి.లోని వివిధ కేటగిరిలో పనిచేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అనేక సందర్భాలలో టూరిజం యాజమాన్యం దృష్టికి తీసుకొచ్చాం. తేదీ:14.9.2022 సం.లో టూరిజం ప్రిన్సిపల్ సెక్రటరీ, మేనేజింగ్ డైరెక్టర్ వారు,ఎస్టి కమిషన్ చైర్మన్ వారి సమక్షంలో విజయవాడ సెక్రటేరియట్ నందు మా యొక్క సమస్యలపై చర్చించారు. అయినా నేటికీ సమస్యలు గడుస్తున్న పరిష్కారం కాలేదు.అందుకు కార్మికులంతా ఈనెల అనగా తేదీ 22.10.2023 తరువాత ఏ రోజు అయినా సమ్మెలోకి వెళ్లడానికి నిర్ణయించుకున్నామని,మీకు ముందుగా తెలియజేయుచున్నాము. కావున తక్షణమే డిమాండ్ల పరిష్కారానికి యాజమాన్యం సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరించాలి.

డిమాండ్లు

1) టూరిజం కార్మికులందరిని పర్మినెంట్ చేయాలి. 2) 10 10 2010 సం.లో టూరిజం కార్పొరేషన్ యాజమాన్యం చేసిన ఒప్పందం అమలు చేయాలి. 3) కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ కార్మికులందరికీ హెచ్ఆర్ పాలసీని అమలు చేయాలి. 4) రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేసి విద్యార్హతలను బట్టి కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ వారికి పదోన్నతి కల్పించాలి. 5) చెందిన కార్మిక కుటుంబానికి అదే కేటగిరీలో తక్షణ ఉద్యోగం కల్పించి, ఇపిఎఫ్ కై యాజమాన్యమే బాధ్యత వహించాలి. 6) డైలీ వెజ్ కార్మికులందరినీ ఆఫ్షన్ లో కలపాలి. 7) కార్పొరేషన్ లో పనిచేసిన కార్మికులందరికీ గ్రాడ్యుటి అమలు చేయాలి. 8) పర్యాటక శాఖలోని బ్యాక్ లాగ్ పోస్టులు గిరిజన కార్మికులతోనే భర్తీ చేయాలి. 9) మరమ్మతుకు గురి అయిన యూనిట్లను తక్షణమే బాగు చేయాలి. 10) చనిపోయిన కార్మికుల దహన సంస్కరణ కొరకు రూ. 25,000 ఇవ్వాలి. 11) కార్మికులకు బస్ పాస్, ఏజెన్సీ అలవెన్స్,వాషింగ్ అలవెన్స్ పెంచాలి, యూనిఫారం ఇవ్వాలి. 12) అల్లూరి సీతారామరాజు జిల్లాలో ప్రత్యేక డివిజన్ ఏర్పాటు చేయాలి.

ఈ కార్య క్రమం లో రాష్ట్ర అధ్యక్షుడు పి.గంగరాజు జిల్లా అధ్యక్షుడు ఆర్.ఆర్.వి. నరసింహం, కార్యదర్శి వి. అంజలిరావు, బాబురావు, ఒనది, ధర్మ, సోమేష్, రాము మరియు తదితరాలు పాల్గొన్నారు.

సత్యదేవుని తొలిపావాంచ వద్ద టీడీపీ శ్రేణులు ప్రత్యేక పూజలు

– టీడీపీ జాతీయ అధ్యక్షుడు కడిగిన ముత్యంలా బయటకు రావాలని ప్రత్యేక పూజలు

అన్నవరం : శంఖవరం మండలం తెలుగుదేశం పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా.చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని,అక్రమ కేసులు నుండి కడిగిన ముత్యం లా బయట పడాలి అని కోరుకుంటూ ప్రత్తిపాడు నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జి వరుపుల.సత్య ప్రభ రాజా పిలుపు మేరకు అన్నవరం సత్యనారాయణ స్వామివారి తొలిపావాంచ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బద్ది.రామారావు, రాష్ట్ర టి.న్.టి.యూ.సి ఉపాధ్యక్షులు వెన్నా.శివ,జిల్లా పార్టీ కార్యదర్శి సరమర్ల. మధుబాబు,పార్టీ సీనియర్ నాయకులు పర్వత.సురేష్, మెరపల.నర్సయ్య, ఈగల. దేముడు, బద్ది.రామకృష్ణ,రాయి. శ్రీనివాస్, బండారు. సురేష్, కడుపుకట్ల.కృష్ణ మరియు మండల పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు అక్రమ అరెస్ట్ నిరసిస్తూ నల్లబెలూన్లతో నిరసన

కాకినాడ, అక్టోబర్ 10: టీడీపీ అధినేత, మాజీ సీఎం నారా చంద్రబాబు అరెస్టుకు నిరసనగా కాకినాడ జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు సుంకర పావని ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా పరిషత్ సెంటర్లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద నల్ల బెలూన్లను ఎగుర వేసి బాబుతో మేము అనే ప్ల కార్డులను ప్రదర్శిస్తూ రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పావని మాట్లాడుతూ 14 సంవత్సరాలు అవినీతి మచ్చ లేకుండా సీఎంగా పనిచేసిన 74 ఏళ్ల చంద్ర బాబును 32 రోజులుగా అక్రమంగా జైలులో ఉంచి పైశాచిక అనందం పొందుతున్న వైసీపీ నాయకులను ప్రజలు గమనిస్తున్నారన్నారు. అధికార దర్పంతో విర్రవీగుతున్న జగన్ రెడ్డికి పతనం తప్పదని, మళ్ళీ జైలు జీవితమేనని పావని చెప్పారు. ఈ కార్యక్రమంలో సుంకర పావని వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు చల్లా పార్వతి, పాలిక సత్య, నక్కా జ్యోతి, రేలంగి లక్ష్మి, కనకం, దుర్గ, సత్యవతి, నిర్మల, రమణ, భ్రమరాంబ, చింతా భవాని తదితరులు పాల్గొన్నారు.

మలబద్ధకం సమస్యకు అసలైన కారణం ఈ ఆహారాలే...

ప్రస్తుత రోజుల్లో చాలా మంది మలబద్ధక సమస్యతో బాధపడుతున్నారు . మలబద్ధం వల్ల దీర్ఘకాలంలో చాలా సమస్యలు ఎదుర్కోవల్సి వస్తుంది. మలబద్ధక సమస్యకు ప్రధాన కారణం పౌష్టికాహార లోపం, మరియు ఒత్తిడి. ఈ సమస్యను నివారించు కోవడానికి కొన్ని ప్రత్యేకమైన ఆహారాలున్నాయి. వీటిని రెగ్యులర్ డైట్ లో చేర్చుకోవడం మంచిది. మలబద్ధకం దీర్ఘకాలిక సమస్యగా మారినప్పుడు, డాక్టర్ ను సంప్రదించడం చాలా మంచిది మరియు డాక్టర్ ను కలవడం వల్ల డైజెస్టివ్ సమస్యను డయోగ్నైస్డ్ సమస్యను నివారించుకోవచ్చు. మలబద్ధకం సమస్య ను నేచురల్ గా తగ్గించుకోవడానికి మనం రెగ్యులర్ గా తీసుకొనే ఆహారాల్లో ఫైబర్ ఎక్కువ ఉన్న (పండ్లు మరియు కూరలను) చేర్చుకోవాలి. ఇవి మలబద్ధక సమస్యను నివారించంచడంలో గ్రేట్ గా సహాయపడు తాయి . ఇవి బౌల్ మీద ఒత్తిడి పెంచి తిన్న ఆహారం స్మూత్ గా జీర్ణం అయ్యేందుకు మరియు విసర్జనకు సహాయపడుతాయి . ఎక్కువగా ద్రవాలున్న ఆహారాలు మరియు పానీయాలు తీసుకోవడం వల్ల బౌల్ మూమెంట్ కు సహాయపడుతాయి. బౌల్ మూమెంట్ ప్రాసెస్ లో మన శరీరంలోని వివిధ రకాల టాక్సిన్స్ మరియు వేస్ట్ ప్రొడక్ట్స తొలగింపబడుతుంది. అందు వల్ల అలా వేస్ట్ ప్రొడక్ట్స మన శరీరం నుండి ప్రతి రోజూ బయటకు విసర్జించకుండా నిలుపుదల జరిగినప్పుడు ఆరోగ్యపరంగా వివిధ రకాల సమస్యలను ఎదుర్కోవల్సి వస్తుంది. మలబద్ధకంను నివారించే నేచురల్ అండ్ హెల్తీ ఫుడ్స్ మలబద్ధ సమస్య నివారించుకోవడానికి కొంత మంది తక్షణ ఉపశమనం పొందడానికి కొన్ని మందులను వాడుతుంటారు, అవి విరేచనాలకు దారితీస్తాయి. మలబ్ధక సమస్యను ప్రస్తుతానికి నివారించినా, వాటికి మీరు వ్యసన పరులుగా మారుతారు . కాబట్టి, అలా మందులతో అనారోగ్య సమస్యలకు గురి కాకుండా చాలా సున్నితంగా మలబద్ధక సమస్యను నివారించుకోవడం కోసం మలబద్ధకాని కారణం అయ్యే కొన్ని ఆహారాలను లిస్ట్ ను క్రింది విధంగా సూచించడం జరిగింది. వీటికి దూరంగా ఉన్నట్లైతే మలబద్ధక సమస్యను నివారించుకోవచ్చు.

బ్రెడ్: వీట్ అండ్ బార్లీ బ్రెడ్ తో తయారుచేసిన బ్రెడ్. వీటిలో ఫ్రక్టాన్స్ మరియు గ్లూటెన్లు అధికంగా ఉంటాయి. చాలా మందిలో ఈ గ్లూటెన్స్ మరియు ఫ్రక్టాన్స్ జీర్ణం అవ్వకుండా శరీరంలోకి షోషింపకుండా ఉంటాయి. తర్వాత ఇది జీర్ణం కాకపోతే పొట్టలో బ్యాక్టీరియా ఏర్పడే ప్రమాధం ఉంది. దాంతో పొట్టలలో గ్యాస్, పొట్ట ఉదరంలో నొప్పి, అసౌకర్యం మరియు ఇతర బౌల్ మూమెంట్ లక్షణాలు కలిగి ఉంటాయి .

రెడ్ మీట్: రెడ్ మీట్ ఒక్కటీ మలబద్ధకానికి కారణం కావకపోవచ్చు భోజనంతో పాటు రెడ్ మీట్ తీసుకొన్నప్పుడు మీరు వెజిటేబుల్స్ ను తినకుండా ఉండటం వల్ల జీర్ణక్రియకు కష్ట అవుతుంది . కాబట్టి రెడ్ మీట్ తీసుకొన్న మంచి ఆహారం తీసుకోవడం మంచిది. మాంసాహారం తీసుకొన్న సలాడ్స్ మరియు బేక్ చేసిన బంగాళదుంపలు తీసుకోవడం మర్చి పోకండి.

కుక్కీస్(పాస్ట్రీస్ మరియు కేక్స్) వీటిని రీఫైడ్ ఫ్లోర్ తో తయారుచేస్తారు ఇవి మలబద్ధకానికి కారణం అవుతాయి . ఈ ఆహారాలు గౌట్ ఆరోగ్యానికి అంత మంచివి కావు. కాబట్టి ఇలాంటి ఆహారాలను అకేషనల్ గా తీసుకోవాలి. రెగ్యులర్ గా తీసుకోకూడదు.

పండని పచ్చి అరటిపండ్లు: పండని పచ్చి అరటిపండ్లు తినడం వల్ల మలబద్ధకానికి గురి చేస్తుంది. బాగా పండిన అరటిపండ్లలో న్యూట్రీషి యన్స్ మరియు ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి మలబద్ధక నివారణకు బాగా పండిన అరటిపండ్లను తీసుకోవాలి.

చిప్స్ : బంగాళదుంప చిప్స్ లో ఫైబర్ తక్కువగా ఉంటుంది మరియు మీ పొట్టను చాలా త్వరగా ఫిల్ చేస్తుంది. అందువల్ల మీరు రెగ్యులర్ గా తీసుకొనే నార్మల్ మీల్స్ (పండ్లు మరియు కూరగాయల) ను తినకుండా మానేస్తుంటారు. పొటాటలో చిప్స్ ఎక్కువగా తినడం వల్ల మలబద్ధకానికి గురి చేస్తుంది.

చాక్లెట్: డార్క్ చాక్లెట్ ఆరోగ్యానికి మేలు చేస్తుందని అంటారు , కానీ మోతాదుకు మించి తీసుకోవడం వల్ల మలబద్ధకానికి గురిచేస్తుంది. ప్రేగుయొక్క సంకోచవ్యాచాలను అంతరాయం కలిగిస్తుంది. ఎక్కువ చాక్లెట్స్ తినడం వల్ల మలబద్ధకం దారితీస్తుంది.

డైరీ ప్రొడక్ట్స్ డైరీ ప్రొడక్ట్స లో చీజ్ మరియు ఇతర లోఫ్యాట్ డైరీప్రొడక్ట్స లో ఫైబర్ తక్కువగా ఉంటుంది మరియు ఫ్యాట్ ఎక్కువగా ఉంటుంది. ఈ ఆహారాలు జీర్ణక్రియను తగ్గించి మలబద్ధకానికి గురి చేస్తాయి . కాబట్టి మీ రెగ్యులర్ డైట్ లో వెజిటేబుల్ లేదా ఫ్రూట్ సలాడ్స్ ను చేర్చుకోవాలి.

ఎడమవైపు తిరిగి పడుకోవడం వల్ల ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలు

మనం నిద్రించే తీరు మన జీవితంలో ఆనందాన్ని నిర్దేశిస్తుందంటున్నారు తాజా పరిశోధకులు. కుడి వైపు కన్నా ఎడమవైపు ఒత్తిగిలి నిద్రించే వారికి మానసిక ప్రశాంతత ఎక్కువగా ఉంటుందని, వారి జీవితం ఆనందమయంగా ఉంటుందని ఆ సర్వేలో తేలింది. ఎడమవైపు తిరిగి పడుకునే వారు రాత్రుళ్లు సాధారణంగా నిద్రలేవరట. వారికి చక్కని గాఢనిద్ర పడుతుందని ఆ సర్వే నివేదిక చెబుతోంది. కుడి వైపు తిరిగి పడుకునే వారి వదనం కళావిహీనంగా ఉంటుంది. అదే ఎడమవైపు పడుకునే వారి ముఖం ప్రకాశవంతంగా ఉంటుందట.

కుడివైపు పడుకునే వారు ఉదయం నిద్రలేవడంతోనే చికాకుగా ఉంటారట. అలాగే ఆఫీసులో కూడా వారు అశాంతిగా ఉండి ఉద్యోగంపై దృష్టిని నిమగ్నం చేయలేరట. అయితే ఎడమవైపు పడుకునే వారు ఆఫీసులో సంతోషంగా పనిచేస్తారు కాని కుడివైపు వారే బాగా గడిస్తారని ఈ సర్వే తేల్చింది. అలాగే కుడివైపు పడుకునేవారికి ఉద్యోగ జీవితం నచ్చదట.

కాని ఎడమవైపు నిద్రించే వారు తాము చేస్తున్న ఉద్యోగాన్ని ప్రేమిస్తారట. ఎడమ పక్క తిరికి పడుకునే వారు ఎంతటి గడ్డు పరిస్థితిలో అయినా నిబ్బరంగా ఉంటారట.

అదే కుడివైపు పడుకునే వారు ఏ చిన్న కష్టం వచ్చినా కలవరపాటుకు గురై మానసికంగా కుంగిపోతారట. ఎడమవైపు పడుకునే వారు ఎప్పుడు ఉల్లాసంగా ఉండటమే కాక ఆశావాద దృక్పథంతో జివిస్తారట.

రాత్రుల్లో ఖచ్చితంగా 8 గంటలు నిద్రపోవడానికి గల కారణాలు ఎడమ వైపు తిరిగి పడుకొనే వారు అనేక వ్యాధులను నివారించుకొనే శక్తి కలిగి ఉంటారు. ముఖ్యంగా, గుండె సంబంధిత సమస్యలు, అలసట, బౌల్ మూమెంట్, మరిన్ని ఇతర సమస్యలను కలిగి ఉంటారు. కాబట్టి, మీ శరీరానికి విశ్రాంతి, మనస్సుతి కలిగి ఉండుటకు ఎడమవైపు తిరిగి పడుకోవడం చాలా ముఖ్యం. ఈ ఆర్టికల్ చదివిన తర్వాత ఎడమైపు తిరిగి నిద్రించడం ఎంత అవసరం, ముఖ్యమో మీరు గుర్తిస్తారు. ఎడమవైపు కాకుండా మరే ఇతర భంగిమలో పడుకొన్నా అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవల్సి వస్తుంది.

నిద్ర గురించి మీకు తెలియని 12 వాస్తవాలు కుడివైపు తిరిగి పడుకోవడం వల్ల శరీరంలో టాక్సిన్స్ భయటకు నెట్టయేబడదు. దాంతో గుండె పనితీరు మీద మరింత ఒత్తిడి పెగుతుంది. మరియు జీర్ణ సమస్యలు మరింత ఎక్కువ అవుతాయి. వెల్లకిలా పడుకోవడం వల్ల శ్వాస సంబంధిత సమస్యలు ఎదురవుతాయి.

ఇది ఆస్తామా మరియు నిద్రలేమి వారికి చాలా ప్రమాధకరమైనది. అధిక నిద్ర వల్ల కలిగే సైడ్ ఎఫెక్ట్స.! నివారణ ఎలా? కాబట్టి, ఎడమవైపు తిరిగి నిద్రించడం చాలా ముఖ్యం. అలాగే మన శరీరానికి కూడా బ్రైన్ ఇవ్వాలి. మరి ఎడమవైపు తిరిగి పడుకోవడం వల్ల ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలేంటో ఒకసారి క్రింది స్లైడ్ ద్వారా తెలుసుకుందాం...

తీవ్ర ఆరోగ్య ప్రమాదాలను నివారించుకోవచ్చు: ఎడమ వైపు తిరిగి పడుకోవడం వల్ల శరీరంలో టాక్సిన్స్ ను తొలగించడానికి సులభం అవుతుంది. దాంతో అన్ని రకాల ప్రమాధకర జబ్బును నివారించుకోవచ్చు. ఎడమవైపు తిరిగిపడుకోవడం వల్ల శోషరసాలు ఎక్కువగా విడుదలయ్యే శరీరంలో టాక్సిన్స్ ను తొలగించడానికి సహాయపడుతాయి.

లివర్ మరియు కిడ్నీల పనితీరు మెరుగ్గా ఉంటుంది: మన నిద్రించే సమయంలో కూడా కాలేయం మరియు కిడ్నీలు మరింత మెరుగ్గా పనిచేయడానికి, శరీరంలో వేస్ట్ ప్రొడక్ట్స ను మరియు టాక్సిన్స్ ను తొలగించడానికి ఈ నిద్రాభంగిమ సహాయపడుతుంది.

శరీరంలోని అవయా వాల నుండి వేస్ట్ ను ఎడమవైపు చాలా ఎఫెక్టివ్ గా గ్రహిస్తుంది. దాంతో శరీరం శుభ్ర పడుతుంది.

జీర్ణక్రియ మెరుగుపడుతుంది: ఎడమవైపు తిరిగి పడుకోవడం వల్ల పొట్ట మరియు ప్రాక్రియాటిక్స్ నేచురల్ గా హ్యాంగ్ అవుతాయి. ఇది తిన్న ఆహారం మరింత ఎఫెక్టివ్ గా జీర్ణం అవ్వడానికి సహాయపడుతుంది.

సున్నితమైన బౌల్ మూమెంట్: ఎడమవైపు నిద్రలో ఉన్నప్పుడు, చిన్న ప్రేగుల నుండి పెద్దప్రేవుల్లోకి గ్రావిటి ద్వారా నెట్టడానికి సహాయపడుతుంది. ఇది పొట్టలోని వ్యర్థాలను ఉదయం చాలా మృదువుగా తొలగింపుకు సహాయపడుతుంది.

హార్ట్ ఫంక్షన్ మెరుగుపరుస్తుంది: ఎడమ వైపు నిద్రించడం వల్ల గురుత్వాకర్షణ సహాయంతో శరీరభాగాల న్నింటికి రక్తసరఫరా జరిగి, గుండె మీద పనిభారం తగ్గిస్తుంది.

ఉదయం అలసటను తగ్గిస్తుంది: ఎడమవైపు తిరిగి పడుకోవడం వల్ల లివర్ మరియు గాల్ బ్లాడర్ ఫ్రీగా హ్యాంగ్ అయ్యి పిత్యరసాలు వేస్ట్ కాకుండా, స్వేచ్ఛగా ఉత్పత్తి అయ్యేందుకు సహాయపడు తాయి. తీసుకొన్న ఆహారం చాలా సున్నితంగా జీర్ణం అవ్వడానికి సహాయపడుతుంది.

ఫ్యాట్స్ కరింగించి, ఫ్యాటీ లివర్ ను నివారిస్తుంది: కాలేయం మరియు పిత్తాశయం నుండి స్రవించి పిత్త రసాలు తరళీకరణ ప్రక్రియ ద్వారా కొవ్వులు జీర్ణం అవుతాయిని మనందరికీ తెలిసిన విషయమే. అయితే ఎడమవైపు నిద్ర మరింత పైత్య స్రావంకు సహాయపడు తుంది కొవ్వులు జీర్ణమవ్వడానికి సహాయపడుతుంది. దాంతో అదనపు కొవ్వులు కాలేయంలో పేరుకోకుండా నిరోధిస్తుంది.

హెపటైటిస్-బి.. చికిత్స

హెపటైటిస్-
సి ఇన్ఫెక్షన్‌పై శరీరం దానంతటదే పోరాడితే తప్ప, ఇది 15 శాతం కేసుల్లో జరుగుతుంది. దీర్ఘకాలిక హెపటైటిస్-సిని నియంత్రించడానికి చికిత్స అవసరం రావచ్చు. కొన్నిసార్లు చికిత్స పనిచేయడానికి ఎక్కువ సమయం పడుతుంది. మరియు కొన్నిసార్లు ఇది సహాయపడకపోవచ్చు. అప్పటికప్పుడే ఈ వ్యాధి ముమ్మరం కాదు కాబట్టి, మీ డాక్టరు నుంచి చికిత్స మరియు సంరక్షణ పొందడం ముఖ్యం. రక్తంలో వైరస్ పరిమాణాన్ని తగ్గించడం మరియు సిరోసిస్, అంత్య దశ కాలేయం వ్యాధి. మరియు ఇతర జటిల సమస్యలను నిరోధించేందుకు వ్యాధి పురోగతిని నెమ్మదింపజేయడం దీర్ఘకాలిక హెపటైటిస్ సి యొక్కలక్ష్యం.ల దీర్ఘకాలిక హెపటైటిస్-సికి చికిత్స చేసేందుకు ప్రస్తుతం లభిస్తున్న థెరపీలన్నీ అల్ఫా ఇంటర్‌ఫెరావ్‌లు అనే బయోలోజిక్ ఏజెంట్లు పనిచేయడంపై ఆధారపడి ఉంటాయి. ఇంటర్‌ఫెరాన్ లు అనేవి మన శరీరంచే సహజంగా ఉత్పత్తి చేయబడే ప్రొటీన్లు. ఇవి మానవ తయారీవి అయి కూడా ఉండొ చ్చు. మరియు ప్రజలకు ఇంటర్‌ఫెరాన్ యొక్క పరిస రాలను పెంచేందుకు ఇవి వాళ్ళకు ఇంజెక్షన్ ద్వారా ఇవ్వబడతాయి. ఇంటర్ ఫెరాన్‌ని సబ్‌కుటేనివస్‌గా (అంటే చర్మం కిందకి అని అర్థం) ఇంజెక్ట్ చేయవల సిన అవసరం వుంది.

హెపటైటిస్-సికి టీకాల విరుగుడు: దీర్ఘకాలిక హెపటైటిస్-సిలో లక్షణాలు ఈ విధంగా ఉంటాయ. రక్తంలో వైరస్, యాంటీబాడీలు లేవు, వైరస్‌ని ఇతరులకు సంక్రమింపజేయగలరు. కాలేయం పాడైపోవడం కొనసాగుతుంది. కాలేయ వైఫల్యం, వ్యాక్సినేషన్. వ్యాక్సిన్ అనేది మీకు సుస్తీ చేయకుండా ఉంచేందుకు మీరు ఆరోగ్యంగా ఉన్నప్పుడు తీసుకునే ఔషధం. హెపటైటిస్-బి వైరస్ లాంటి కొన్ని వైరస్‌లపై దాడి చేయాలని వాక్సిన్లు మీ శరీరానికి సూచిస్తాయి. హెపటైటిస్-బి వ్యాక్సిన్ మూడు షాట్‌లుగా ఇవ్వబడు తుంది. పాపాయిలందరికీ తప్పకుండా వ్యాక్సిన్‌ని ఇవ్వాలి. పాపాయిలు పుట్టిన తరువాత 12 గంటల లోపు మొదటి షాట్ ఇవ్వాలి. రెండో షాట్‌ని 1 నుండి 2 నెలల వయసుకు మరియు మూడో షాట్‌ని 6 మరియు 18 నెలల వయస్సులోనూ ఇవ్వాలి. పెద్ద పిల్లలు మరియు వయోజనులు కూడా వ్యాక్సిన్‌ని పొందవచ్చు. వీళ్ళు మూడు షాట్‌లను ఆరు రోజుల్లో తీసుకోవాలి. వ్యాక్సిన్ తీసుకోకుండా ఉన్న పిల్లలు దీన్ని తీసుకోవాలి. మీరు షాట్‌లన్నిటినీ పరిరక్షించవలసిన అవసరం వుంటుంది. మీరు విదేశాలకు వెళ్ళేటట్ల యితే, మీరు వెళ్ళబోయే ముందే షాట్‌లన్నిటినీ తీసు కునేలా చూడాలి.

సురక్షిత చిట్కాలు: ఔషధాలు, హార్మోన్లు, స్టెరాయిడ్లు మరియు విటమిన్లు ఎక్కించుకునేందుకు ఒకరు వాడిన సూదులను మరొకరు వాడకూడదు. ఇంజెక్షన్ చేసు కోవడానికి ముందు చేతులు కడుక్కోవాలి. కండోమ్‌లు మరియు బ్యారియర్లు ఉపయోగించడం లైంగిక జబ్బులు సంక్రమించే అపాయాలను తగ్గించడానికి సహాయపడుతుంది. అయితే హెపటైటిస్-బి రోగులతో పోల్చుకుంటే హెపటైటిస్-సి రోగుల్లో సంక్రమణ అపాయం చాలా తక్కువగా ఉంటుంది. గర్భధారణ కాలంలో లేదా బిడ్డ పుట్టిన సమయంలో హెపటైటిస్-బి తల్లి తన పాపాయికి సంక్రమింపజేయవచ్చు. కాబట్టి గర్భం దాల్చటానికి ముందు మీ డాక్టరును సంప్రదించండి. హెపటైటిస్-సితో ఇది చాలా తరచుగా కలగదు. ఆరోగ్య సంరక్షణ సెట్టింగుల్లో ప్రామాణిక సురక్షిత ముందుజాగ్రత్తలు జాగ్రత్తగా పాటించేలా నిర్ధారించు కోండి. రేజర్లు, టూత్‌బ్రష్‌లు, నెయిర్ కట్టర్లు లేదా గుచ్చుకునే చెవి పిన్నులు లాంటి వ్యక్తిగత పరిశుభ్రత వస్తువులను మరొకరితో పంచుకోవద్దు.

హెపటైటిస్ - ఎ, బి ఎందుకొస్తాయి? హెపటైటిస్ అనగా కాలేయానికి చెందిన వ్యాధి. ఇది వైరస్, బాక్టీరియా, ప్రొటోజావా, కొన్ని మందులు మొదలైన వివిధ కారణాలవలన కలుగుతుంది. వీనిలో వైరస్‌వల్ల కలిగే హెపటైటిస్‌ను వైరల్ హెపటైటిస్ అంటారు.

హెపటైటిస్-ఎ: (ఇన్ఫెక్షన్ హెపటైటిస్) హెపటై టిస్- ఎ వైరస్ ద్వారా వచ్చే లివర్ వ్యాధి. ఇది కలుషిత మైన నీటి ద్వారా లేక కలుషితమైన ఆహారం ద్వారా కానీ వ్యాప్తి చెందుతుంది. ప్రతి ఏటా ప్రపంచ వ్యాప్తం గా పది మిలియన్ల ప్రజలు ఈ వ్యాధి బారిన పడుతు న్నారు. రోగ క్రిమి శరీరంలో ప్రవేశించినప్పటి నుంచి రోగ లక్షణాలు మొదలయ్యే వరకు (ఇంక్యుబేషన్ పీరియడ్) సాధారణంగా, రెండు నుండి నాలుగు వారాల వరకు ఉంటుంది. హెపటైటిస్-ఎ టీకాతో ఈ వ్యాధిని నిరోధించవచ్చు.

వ్యాధి పుట్టుక: వ్యాధికారక క్రిమి గొంతు లేదా ప్రేవుల్లోని కణజాలాన్ని చొచ్చుకొని, రక్తం ద్వారా లివర్‌కు చేరి అక్కడ అభివృద్ధి చెందుతుంది.

హెపటైటిస్-బి: హెపటైటిస్-బి అనేది కాలేయానికి సంబంధించిన వ్యాధి. హెపటైటిస్-బి వైరస్ ద్వారా ఈ వ్యాధి వస్తుంది. ఈ వైరస్ హెపడ్నావైరస్ కుటుంబానికి చెందిన వందల రకాల వైరస్‌లలో ఇది ఒక రకం. దీనికి సీరం హెపటైటిస్ అని ఇంకో పేరుంది. ఈ వ్యాధి ఆసియా మరియు ఆఫ్రికా ఖండాలలో చాలా చోట్ల ప్రబలంగా వుంది. ఒంట్లో హెపటైటిస్ వైరస్ వున్న వాళ్ళు మన దేశంలో, మన ప్రాంతంలో చాలా పెద్ద సంఖ్యలో ఉన్నారు. మొత్తం జనాభాలో వీరు 3-5 శాతం వరకూ వున్నట్టు అంచనాలు చెబుతున్నాయి. కాలేయానికి వాపురావటం, వాంతులు, పచ్చకామెర్లు ఈ వ్యాధి లక్షణాలు. ఈ వ్యాధి ముదిరితే కాలేయం గట్టిబడిపోయి లివర్ క్యాన్సర్ వచ్చే ప్రమాదం వుంది.

వ్యాప్తి మరియు వ్యాధి లక్షణాలు.. ఒకసారి హెపటైటిస్-బి వైరస్ ఒంట్లో ప్రవేశించిందంటే ఒంట్లో దాని సంఖ్య విపరీతంగా లక్షల్లో పెరిగిపోతూ అది లివర్‌ను దెబ్బతియ్యటం ఆరంభిస్తుంది. ఇక వాళ్ళ రక్తంలోనూ, వీర్యంలోనూ, లాలాజలంలోనూ, ఇతర్రతా శారీరక స్రావాలన్నింటిలోనూ ఈ వైరస్ ఉండవచ్చు. ఈ వైరస్ ఎక్కువగా శరీర ద్రవాల ద్వారా వ్యాపిస్తుంది. సెక్స్, రక్తమార్పిడి, సూదులు, సిరంజీలు, తల్లినుండి బిడ్డకు సంక్రమించవచ్చును.

తొలిదశ: హెపటైటిస్-బి వైరస్ శరీరంలో ప్రవేశించిన తర్వాత సాధారణంగా చాలామందికి కొద్ది రోజుల్లో కామెర్లు వస్తాయి. దీన్ని అక్యూట్ దశ అంటారు. కామెర్లతోపాటు వికారం, అన్నం సహించకపోవటం, కొద్దిపాటి జ్వరం వంటి లక్షణాలూ ఉండవచ్చు. ఈ దశలో మనం (హెచ్‌బిఎస్ ఎజి) పరీక్ష చేస్తే పాజిటివ్ వస్తుంది. అంటే ఏదో మార్గంలో హెపటైటిస్- బి వైరస్ వీరి శరీరంలో ప్రవేశించిం దనీ, దాని కారణంగా కామెర్లు వచ్చాయని అర్థం. వీరికి లివర్ ఫంక్షన్ టెస్టుల్లో కూడా కాస్త తేడాలుంటాయి.

కళ్లకు వ్యాయామం తప్పనిసరి

రోజంతా ఆఫీసులో కంప్యూటర్ ముందు కూర్చుని పనిచేయడం, ఇంటికి వచ్చాక టీవీకి అతుక్కుపోవడం లేదా ల్యాప్‌టాప్ ముందుకు కూర్చునే వారి సంఖ్య ఎక్కువే. అయితే ఈ విధంగా గంటల తరబడి కంప్యూటర్లు, టీవీల ముందు కూర్చోవడం వలన చిన్న వయసులోనే కళ్ల సమస్యలు ఏర్పడతాయి. కంప్యూటర్ నుంచి వెలువడే పవర్ వలన కళ్ల చూపు మందగించే ప్రమాదం ఉంది. కనుక కళ్ల కోసం కొంత టైమ్ కేటాయించాలి.

కళ్ల సమస్యలు దరిచేరకుండా ఉండాలంటే కళ్లకు అప్పు డప్పుడు కాస్తంత విశ్రాంతిని ఇస్తూ, చిన్న పాట వ్యాయామాలు చేయడం మంచిది. అవి ఎలా చేయాలో మీ కోసం. రెండు అరచేతుల్ని కలిపి రుద్దితే కొన్ని నిమిషాలకు వేడెక్కుతాయి. వాటిని కళ్లపై ఉంచండి. ఇలా చేస్తున్నప్పుడు కళ్లు తెరవకూడదు. కళ్లపై వెలుతురు పడకూడదు. ఇలా రోజులో కుదిరినప్పుడల్లా చేసి చూడండి. కళ్లకు హాయిగా అనిపిస్తుంది.

కంప్యూటరుపై పనిచేసే వారిలో చాలా మంచి కనీసం రెండు నిమిషాలు కూడా కళ్లు మూసి తెరవరు. దాంతో కళ్లు అలసిపోతుంటాయి. ఇలాంటి వారు తరచూ కనురెప్పల్ని మూసి తెరవడం ఓ అలవాటుగా మార్చుకోవాలి. ఇలా ఎన్ని ఎక్కువ సార్లు చేస్తే అంత మంచిది.

కంప్యూటరు ఎదురుగా కూర్చుని పనిచేసే వారు దూరంగా ఉండేవి చూడటంలో ఇబ్బందిపడతారు. దాన్ని అధిగమించాలంటే ప్రతి అర గంటకోసారి ఐదు సెకన్లు దూరంగా ఉండే వస్తువుల్ని

చూడాలి. ఇది కళ్లకెంతో మేలు చేస్తుంది. ఇక కళ్లు బాగా అలసిపోయినట్లు అనిపిస్తుంటే, కాసిని నీళ్లు జిలకరించుకోండి. లేదా చన్నీళ్లతో కళ్లను తుడుచుకోండి. దీన్ని కళ్లపై ఉన్న ఒత్తిడిపోయి తాజాగా మారతాయి.

సౌకర్యంగా కూర్చుని చేతి బొటనవేలిని కంటికెదురుగా పెట్టుకుని దాన్న చూడాలి. తరువాత వేలిని దూరంగా ఉంచి మళ్లీ దృష్టిని దానిపై నిలపాలి. ఇలా కొన్ని నిమిషాలు చేస్తే కళ్లకు విశ్రాంతి లభిస్తుంది. ఈ విధంగా చేయడం వలన కళ్ల చూపు సమస్యలు దరిచేరవని వైద్య నిపుణులు తేల్చి చెబుతున్నారు.

పరకడుపున లీటరు నీళ్లు తాగితే...?

నేటి ఆధునిక యుగంలో మారుతున్న ఆహారపు అలవాట్లు, ప్రకృతిలో చోటుచేసుకున్న మార్పులతో పాటు పలు కారణాల వలన మనలను పలు రకాలైన అనారోగ్యాలు వెన్నంటే వుంటాయి. అయితే ఎటువంటి ఆరోగ్య సమస్యలలైనా ఆదిలోనే హరించే దివ్యౌషధం మంచి నీళ్లే అని స్పష్టంగా చెప్పవచ్చు. ప్రతి రోజు ఉదయం పూట లీటరు మంచి నీళ్లు తాగితే పలు రోగాలు మటుమాయమవుతాయని ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు.

కార్యాలయాల్లో ఉద్యోగస్తులు రోజుకు తొమ్మిది, పది గంటల పాటు ఒకే సీట్లో కూర్చుని పనిచేస్తుంటారు. అటువంటి వారి పొట్టలో మందం చేరి, జీర్ణశక్తి 0తగ్గిపోతుంది. వారు ప్రతి రోజు ఉదయాన్నే మంచి నీళ్లు తాగితే, ఆ నీళ్లు పొట్టను క్లీన్ చేయడమే కాకుండా జీర్ణ శక్తిని మెరుగుపరుస్తాయి. ఉదయం పూట వ్యాయామం చేసే అలవాటు ఉన్న వాళ్లు చాలా ఎనర్జీ కోల్పోతుం టారు. అటువంటి వాళ్లకు ఒక లీటర్ మంచి నీళ్లు శరీరానికి ప్రొటీన్స్ బాగా అందేలా చూస్తాయి.

కోల్పోయిన ఎనర్జీని తిరిగి తెస్తాయి. అంతకాదండోయ్ రక్తంలోని మలినాలను తరిమికొడ తాయి. వాతావరణ కాలుష్యం కారణంగా పలువురి చర్మ డల్‌గా తయారవుతుంది. అటువంటి వారు క్రమం తప్పకుండా రోజు లీటరు నీళ్లు తాగితే చర్మ మెరిసిపోతుంది. మితి మీరి బరువు పెరిగిన వాళ్లు ప్రతి రోజు పరకడుపున మంచి నీళ్లు తాగితే బరువు అతి సులభంగా తగ్గిపోతారు. ముఖ్యంగా ఇటీవల అత్యధిక సంఖ్యలో పురుషులు ఎదుర్కునే సమస్య కిడ్నీలో రాళ్లు.

ఈ సమస్యకు అసలైన మందు మంచి నీళ్లే అని వైద్యు లు తెలుపుతున్నారు. రోజూ లీటర్ మంచి నీళ్లు తాగితే కిడ్నీలో రాళ్లు చేతులు. ఇంత టి మేలు చేసే మంచి నీళ్లను తాగడం ఎవరూ మరువకండి.

కూడళ్ళ అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

- జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : నగరంలో స్మార్ట్ సిటీ పనులలో భాగంగా చేపట్టిన పలు కూడళ్ళు, రోడ్ల విస్తరణ పనులు వేగవంతం చేయాలని జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ జివిఎంసి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన మూడు, నాలుగు, ఐదు జోన్ల పరిధిలోని పెదవాల్తేరు ప్రభుత్వ ఛాతి ఆసుపత్రి రోడ్డు, ఎ.ఎస్.ఆర్. కాలేజీ గ్రౌండ్ జంక్షన్, జగదాంబ జంక్షన్, అక్కయ్యపాలెం మహారాణి పార్లర్ జంక్షన్, న్యూకాలనీ జంక్షన్ అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పెదవాల్తేరు పోలమాంబ గుడి ఎదురుగా ఉన్న ప్రభుత్వ ఛాతి ఆసుపత్రి రోడ్డును పరిశీలించి, 60 అడుగుల రోడ్డు విస్తరణ పనులతో పాటు సెంటర్ మీడియన్, గ్రీనరీ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని, ఈ రోడ్డు విస్తరణకు అడ్డంగా ఉన్న చెట్లను రోడ్డుకు ప్రక్కగా గ్రీనరి ప్రాంతంలోకి మార్పు చేసినందున వాటికి ఎటువంటి హాని కలగకుండా జాగ్రత్త వహించాలని అధికారులను ఆదేశించారు. నగరంలో రద్దీ దృష్ట్యా స్మార్ట్ సిటీ నిధులతో రోడ్ల విస్తరణ పనులతో పాటు కూడళ్ళ అభివృద్ధి పనులు చేస్తున్నట్లు తెలిపారు. కూడళ్ళ అభివృద్ధి పనులలో ఆయా ప్రాంతాలలో ఉన్న విగ్రహాలకు హాని కలగకుండా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో పర్యవేక్షక ఇంజనీర్లు వినయ్ కుమార్, వేణుగోపాల్, జోనల్ కమిషనర్లు విజయలక్ష్మి, శివప్రసాద్, ఆర్.వి.జి.కృష్ణ, ఏ.పి.యు.ఐ.ఎ.ఎం.ఎల్. ప్రతినిధి చేతన్, కార్యనిర్వాహక ఇంజనీరు మత్స్యరాజు, ఎ.ఎం.ఒ.హెచ్.లు డాక్టర్ రాజేష్, డాక్టర్ సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాలుర వసతి, పరిశీలన కేంద్రాలను పరిశీలించిన బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : విశాఖపట్నం లో గల బాలుర పరిశీలన కేంద్రం మరియు వసతి గృహంను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ శ్రీ కేసలి అప్పారావు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ వసతి గృహంలో ఉంటున్న బాలలు విషయములో సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారి అభిరుచి మేరకు నచ్చిన రంగాల్లో రాణించడానికి విద్యా తో పాటు వృత్తి విద్యా శిక్షనా కార్యక్రమాలు నేర్పించాలని తెలిపారు. నూతనంగా నిర్మించిన బాలల పరిశీలన గృహం ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వీలైనంత త్వరగా బాలలు కి అందుబాటులోకి తీసుకొని రావాలని కోరారు. బాలలకు కల్పిస్తున్న సౌకర్యాలు, ఆహారం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సీసీ కెమెరాలు అన్నీ పూర్తి స్థాయిలో పనిచేయాలని,వాటిని నిరంతరం పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు.సంభందిత అధికారులు మినహా ఇతరులను అనుమతించరాధని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు బాలల న్యాయ మండలి సభ్యులు భాస్కరరావు, పర్యవేక్షణ అధికారులు రామ్మోహన్, వీరయ్య , మీషన్ వాత్సల్య సిబ్బంది అనూజ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

- నగరంలో రక్త నిల్వాల కొరత ఉంది
- కళా హాస్పిటల్ లో మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపునకు విశేష స్పందన
- అధిక సంఖ్యలో రక్తదానం చేసిన యువత
- రక్త దాతలకు బ్లడ్ డొనేషన్ సర్టిఫికెట్లు అందజేసిన డాక్టర్ పీవీఆర్, డాక్టర్ కళావతి

ద్వారకానగర్(విజయభాను న్యూస్) : సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, కాచి వడపోసిన నీటిని త్రాగాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కళా హాస్పిటల్ అధినేత డాక్టర్ పైడి కళా వెంకట రమణమూర్తి తెలియజేశారు. మంగళవారం నగరంలోని ప్రముఖ వైద్యాలయం కళా హాస్పిటల్ మరియు రోటరీ బ్లడ్ బ్యాంక్ సంయుక్తంగా కళా హాస్పిటల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపునకు విశేష స్పందన లభించింది. ఇందులో భాగంగా అధిక సంఖ్యలో యువత స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.

ఈ సందర్భంగా కళా హాస్పిటల్ అధినేతలు డాక్టర్ పైడి వెంకటరమణమూర్తి, డాక్టర్ కళావతి మాట్లాడుతూ వాతావరణంలో మార్పుల వలన సీజనల్ వ్యాధులు అధికంగా ఉండడంతో నగరం లో రక్త నిల్వాల కొరత ఉందని రక్త నిల్వాల కొరతతో రోగులకు సమయానికి రక్తం అందక చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.

ఈ తరుణంలో యువత రక్తదానం చేయడం అభినందనీయమన్నారు.

ఈ కార్యక్రమంలో కళా హాస్పిటల్ డాక్టర్స్ డాక్టర్ వెంకట రమణమూర్తి మిత్రబృందం మరియు రోటరీ బ్లడ్ బ్యాంక్ చైర్మన్, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రానికి ఆదర్శంగా ఏయూ నిలుస్తోంది

ఎన్ఐఆర్ఎఫ్‌లో అత్యుత్తమ ప్రతిభ చూపడం పట్ల హర్షం
నాలుగు విభాగాలలో ఏయూకు పురస్కారాలు ప్రధానం

ఆంధ్రవిశ్వవిద్యాలయం (విజయభాను న్యూస్) : రాష్ట్రంలో ఉన్నత విద్యకు దిక్సూచిగా, విద్యారంగానికి మార్గదర్శింగా ఆంధ్రవిశ్వవిద్యాలయం నిలుస్తోందని రాష్ట్ర విద్య శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. మంగళవారం విజయవాడలో ఉన్నతవిద్యశాఖ నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జాతీయ స్థాయిలో కేంద్ర విద్య శాఖ ప్రకటించే ఎన్ఐఆర్ఎఫ్ ర్యాకింగ్‌లో రాష్ట్రంలో ఏయూ నాలుగు విభాగాలలో అత్యుత్తమ స్థానాలలో నిలవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.ఓవరాల్ విభాగంలో ఏయూ, కళాశాలల విభాగంలో ఫార్మశీ, ఇంజనీరింగ్ కళాశాలలు, స్టార్టప్ ఇంక్యుబేషన్ రంగాలలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తు నాలుగు ప్రశంసా జ్ఞాపికలను అందజేశారు. రాష్ట్ర విద్య శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ చేతుల మీదుగా ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ జ్ఞాపికలను స్వీకరించారు. కార్యక్రమంలో ఉన్నత విద్య మండలి చైర్మన్ ఆచార్య కె.హేమచంద్రా రెడ్డి, ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి.శశిభూషణ రావు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు అండగా జగనన్న ప్రభుత్వం

- మత్స్యకార కార్పొరేషన్ ఛైర్మెన్ గా పేర్ల విజయ్ చందర్ నియామకం
- ఉత్తర్వులను పేర్ల విజయ్ చందర్ కు అందజేసిన ఎంపీ, తూర్పు సమన్వయకర్త ఎంవివి

మద్దిలపాలెం(విజయభాను న్యూస్): రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ గా పేర్ల విజయ్ చందర్ నియమితులయ్యారు.ఈ మేరకు సోమవారం విజయ్ చందర్ లాసన్స్ బే కాలనీ విశాఖ పార్లమెంట్ సభ్యులు , తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త క్యాంపు కార్యాలయంలో ఎంవీవీ సత్యనారాయణ ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నియామక ఉత్తరాలను ఎంపీ, ఎంవివి చేతుల మీదుగా పేర్ల విజయ్ చందర్ కు అందజేశారు. మత్స్య సహకార సంఘాలను ఐక్యం చేస్తూ గ్రామ, మండల, జిల్లా కమిటీలను నియమించి, విభాగం బలోపేతానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా పేర్ల విజయ్ చందర్ వెల్లడించారు. మత్స్యకారుల సంక్షేమమే ధ్యేయంగా పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి మత్స్యకారుల అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విశేష కృషి చేస్తున్నారని అన్నారు.అదేవిధంగా మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ గా నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత నాకు అప్పగించిన ప్రతి ఒక్కరికి అభినందనలు అని, మత్స్యకార కార్పొరేషన్ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని హామీఇచ్చారు.

పేర్లకు అభినందనలు తెలిపిన వారిలో ఏపీఐఐసీ డైరెక్టర్ మొల్లి అప్పారావు, జిల్లాయువజన విభాగం అధ్యక్షుడు ఆళ్ళ శివగణేష్ ,నగర మహిళా అధ్యక్షురాలు కృపా జ్యోతి,వైసీపీ నగర కార్యదర్శి చొక్కర శేఖరరావు పార్లమెంట్ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి బోండా శ్రీనివాసరావు, జెసిఎస్ కన్వీనర్ శ్రీనివాస్ రెడ్డి పార్టీ శ్రేణులు మహిళలు మహిళలు ఉన్నారు

రాష్ట్ర స్థాయి విలువిద్య పోటీలకు ఎంపిక

పరవాడ (విజయభాను న్యూస్) : జూనియర్ మరియు సీనియర్రాష్ట్ర స్థాయి విలువిద్య పోటీలకు ఇండియన్, రికర్వ్, కాంపౌండ్ విభాగాలలో ఈ నెల 20 నుండి 24 వరకు కడపలో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలకు ఈ రోజు సంస్కృతి గ్లోబల్ స్కూల్ నందు జిల్లా అర్చరీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన జిల్లా జట్టుకు 33 మంది క్రీడాకారులను ఎంపిక చేశారు. ముందుగా ఈ పోటీలను ప్రారంభించిన పాఠశాల మరియు జిల్లా ఆర్చరీ అసోసియేషన్ చైర్మన్ పి. సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ విలువిద్య అన్న క్రీడా శరీరక మరియు మానసిక సమన్వయంకు ప్రతీక అని ఇటువంటి క్రీడలు విద్యార్థులలో ఆత్మవిశ్వాసం నింపుతాయని తెలి పారు.

సుమారు ఉమ్మడి విశాఖ నుండి 80 మంది ఈ ఎంపిక లో పాల్గొన్నారు. ఎంపిక అయినా క్రీడాకారులకు పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్. సీతలక్ష్మి మరియు సీఈఓ కె. నిశంత్, స్పోర్ట్స్ డైరెక్టర్ జి. మధుబాబు లు బహుమతులు ప్రదానం చేసారు.

ఈ కార్యక్రమం లో ఆర్చరీ అసోసియేషన్ఉపాధ్యక్షులు పి.సత్యనారాయణ, కార్యదర్శి పి. భాస్కర్, కోచ్ సుధాకర్, ఎల్. సూరిబాబు, పాఠశాల కోచ్ లు గోవింద్, హరిరాజ్ సింగ్, బషీర్, రాజేష్ లు పాల్గొన్నారు.

శివాజీ పార్క్ గ్రౌండ్‌లో దసరా ర్యాలీపై వెనక్కి తగ్గిన షిండే శివసేన

ముంబై: ఈసారి దసరా ర్యాలీని ముంబై చారిత్రక శివాజీ పార్క్ గ్రౌండ్‌లో నిర్వహించాలనుకున్న ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే సారథ్యంలోని శివసేన వర్గం ఎట్టకేలకు వెనక్కి తగ్గింది. ర్యాలీ కోసం బ్రిహాన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ అనుమతి కోరుతూ సమర్పించిన దరఖాస్తును వెనక్కి తీసుకోవాలని నిర్ణయించుకుంది. 'శాంతిపూర్వక చర్య'లో భాగంగానే షిండే వర్గం ఈ నిర్ణయం తీసుకున్నట్టు శివసేన ఎమ్మెల్యే సదా సర్వాకంర్ ఒక ట్వీట్‌లో తెలిపారు. శివాజీ పార్క్ గ్రౌండ్‌లో దసరా వేడుకలను శివసేన వ్యవస్థాపకుడు బాల్ థాకరే గతంలో ప్రారంభించారు. ఏటా ఇక్కడే దసరా ర్యాలీ జరపడం ఆనవాయితీగా వస్తోంది. అయితే, ఈసారి అటు ఉద్ధవ్ థాకరే శివసేన వర్గంతో ఇటు షిండే శివసేన వర్గం సైతం శివాజీ పార్క్ గ్రౌండ్ వేదికగా దసరా వేడుకల కోసం బీఎంసీకి దరఖస్తు చేసుకున్నాయి. ఆగస్టు 1న సర్వాంకర్ దరఖాస్తు సమర్పించగా, శివసేన యూబీటీ సెంట్రల్ కార్యాలయం ఆగస్టు 7న దరఖాస్తు సమర్పించింది. ఈ నేపథ్యంలో తమ దరఖాస్తును వెనక్కి తీసుకోవాలని షిండే నిర్ణయం తీసుకున్నట్టు ఎమ్మల్యే సర్వాంకర్ తెలిపారు. హిందువులు ఎంతో ఉత్సాహంగా జరుపుకొనే దసరా పండుగలో ఎలాంటి విభేదాలకు తావీయరాదని షిండే భావించారని, వేరొక చోట తమ దసరా ర్యాలీ ఉంటుందని ఆయన చెప్పారు. గత ఏడాది సైతం దసరా వేడుకలను శివాజీ పార్క్ గ్రౌండ్‌లో నిర్వహించేందుకు అనుమతి కోరుతూ షిండే, థాకరే వర్గాలు వేర్వేరుగా దరఖాస్తు చేసుకున్నాయి. శాంతిభద్రతల పేరుతో రెండు వర్గాలకూ బీఎంసీ అనుమతి నిరాకరించింది. అయితే, ఆ తర్వాత శివాజీ పార్క్ గ్రౌండ్స్‌లో ర్యాలీ నిర్వహించుకునేందుకు థాకరే సారథ్యంలోని శివసేనకు ముంబై హైకోర్టు అనుమతి ఇచ్చింది. దీంతో థాకరే వర్గం తాము కోరుకున్న చోటే దసరా వేడుకలు నిర్వహించుకోగా, షిండే వర్గం బాంద్రా-కుర్లా కాంప్లెక్స్ లోని ఎంఎంఆర్‌డీఏ గ్రౌండ్స్‌లో సెలబ్రేషన్స్ నిర్వహించింది. 2012లో బాల్ థాకరే మరణించడంతో శివాజీ పార్క్‌లో ఆయన అంత్యక్రియలు నిర్వహించారు. ఈ ప్రాంతాన్ని శివసేన కార్యకర్తలు 'శివ-తీర్థ' గ్రౌండ్‌గా పిలుస్తారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 * Phone : 2564353, Fax : 0891-2569004 * e-mail: vijayabhanudaily@gmail.com